ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 649

122295

★★★

Telephone: 4343

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా కొల్లేటికోట గ్రామములో వేంచేసియున్న
శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర (తీర్థం) ఉత్సవములు
తి. 12-3-1967 మొదలు 30-3-1967 వ తేదీ వరకు జరుగును
గావ భక్తులెల్లరు ఈ ఉత్సవములో పాల్గొని శ్రీ అమ్మవారి తీర్థప్రసాదములు స్వీకరింప ప్రార్థన.
హరికథా కాలక్షేపములు జరుపబడును.
N. B :- గుడివాడ-లు భీమవరం రూటు మధ్యలో గల "ఆకివీడు" గ్రామములో కొల్లేటికోట చేరుటకు బసలు, లాంచీ సర్వీసులు గలవు.
ఇట్లు
కొల్లేటికోట, కృష్ణాజిల్లా.
నైదు గంగరాజు
మేనేజింగ్ ట్రస్టీ

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

గోల్డ్ స్పాట్
హింయా దేశమంతటను ప్రఖ్యాతి గాంచిన "పార్లే" కంపెనీవారి "గోల్డ్ స్పాట్" "థిస్సర్" విక్రయింపుటకు గుంటూరు, కృష్ణా మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలోని అన్ని గ్రామములందును డీలర్లు మరియు స్టాకిస్టులు కావలెను.
—వివరములకు—
విజయవాడ బాట్లింగ్ కో
3/131 ఎ, రామకృష్ణాపురం, కృష్ణా జిల్లా

సంపుటి 7 :: సంచిక 246 | విజయవాడ, మార్చి 10, 1967 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

నాయకత్వ సమస్యపై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ అసమగ్రచర్చ

తిరిగి సమావేశం జరిగేలోగా ఏకాభిప్రాయ సాధనకు యత్నించగలనని శ్రీ కామరాజ్ వెల్లడి

ఎన్నికల పిదప దేశ పరిస్థితిపై కార్యవర్గం సమీక్ష

న్యూఢిల్లీ, మార్చి 9—

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేటి ఉదయం సమావేశమై ఎన్నికల అనంతరం దేశంలో పరిస్థితిని గురించి, కాంగ్రెసుపార్లమెంటరీ పార్టీ నాయకత్వాన్ని గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. రేపు సాయంత్రం తిరిగి వర్కింగ్ కమిటీ సమావేశం కాగలదు

ఈ లోగా తాను శ్రీమతి ఇందిరా గాంధిని శ్రీ మురార్జీ దేశాయ్‌ను కలుసుకుని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వం విషయంలో ఏకగ్రీవాభిప్రాయ సాధనకు యత్నించగలనని శ్రీ కామరాజ్ అన్నారు

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఈ ఉదయం ఒక గంట 45 నిమిషాలపేపు సమావేశమైనది.

పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ సమాధానమిస్తూ ఈ లోగా తాను శ్రీమతి ఇందిరా గాంధిని, శ్రీ మురార్జీ దేశాయ్‌ని కలుసుకొని నాయకత్వ విషయంలో ఏకాభిప్రాయ సాధనకు యత్నించగలనన్నారు.

వారిద్దరిని ఒకేసారి మీరు సమావేశపరుస్తారా అని అడుగగా కామరాజ్ సమాధానమిస్తూ ఆ విషయం తనకు తెలియదన్నారు.

ఏకాభిప్రాయ సాధనకు తానుపాటిస్తున్న కృషిలో కొంత పురోగతి ఏర్పడినదని కామరాజ్ అన్నారు.

వర్కింగ్ కమిటీలో చర్చలు సుహృద్భావ పూర్వకంగాను, ప్రయోజనకరంగాను వున్నవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

కామరాజ్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేటట్లు చూడడానికి తాను యత్నిస్తున్నానన్నారు.

తన కృషి కొనసాగించగలనని కూడా కామరాజ్ చెప్పారు.

నాయకత్వానికి పోటీ నివారణకు శ్రీ కామరాజ్ చేస్తున్న కృషిని వర్కింగ్ కమిటీ సభ్యులు హర్షించినట్లు ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పత్రికల వారితో అన్నారు.

ప్రధాని పదవికి ఎవరెవరు పోటీచేయాలనుకుంటున్నారో శ్రీ కామరాజ్ వర్కింగ్ కమిటీ సమావేశంలో చెప్పలేదని ఆయన అన్నారు.

కాంగ్రెసుపార్టీ ప్రతిపక్షంగావున్న రాష్ట్రాలలో ఆ పార్టీ వైఖరిని గురించి హోం మంత్రి నందా ముందుగా చర్చ ప్రారంభించారు.

ప్రతిపక్షంగా వున్న రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీప్రభుత్వంతో నిర్మాణాత్మకమైన పద్ధతిలో సహకరించాలని, అయితే కాంగ్రెసు విధానాలను, కార్యక్రమాలను మాత్రం అది విడిచిపుచ్చరాదని నందా అన్నారు.

కాంగ్రెసులో ప్రాథమిక సభ్యులను చేర్చించడానికి గడువును జూన్ వరకు విస్తరించాలని వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

సాధారణంగా అయితే డిశంబరు వరకు మాత్రమే సభ్యులను చేర్చుకుంటారు.

కడచిన సంవత్సరం సభ్యులను చేర్చించే కార్యక్రమం కొనసాగనందున ఇలా గడువును విస్తరించినట్లు సాదిక్ అలీ చెప్పారు.

ఈ సమావేశంలో శ్రీ చాలీహా, శ్రీ మోహన్ లాల్ సుఖాడియా లు తప్ప ఇతర కాంగ్రెసు ముఖ్యమంత్రులు, కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షంలోవున్న రాష్ట్రాలలో కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకులు కూడా పాల్గొంటున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకుని ఎన్నిక వ్యవహారంలో కొందరు ముఖ్యమంత్రులు, ముఖ్యంగా శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ నిజలింగప్పలు ముఖ్యపాత్ర వహిస్తున్నారు.

నేడు వర్కింగ్ కమిటీ సమావేశానికి ముందు శ్రీ నిజలింగప్ప శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు.

ప్రస్తుత పరిస్థితులలో పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ మురార్జీని కూడా మంత్రి వర్గంలో చేర్చుకొనాలని, ఆయన సీనియారిటికి తగిన ప్రాముఖ్యం ఆయనకు యివ్వాలని కూడా నిజలింగప్ప అన్నారట

నేడు వర్కింగ్ కమిటీ సమావేశానికి ముందు ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ సి. బి. గుప్తా కూడా ప్రధాని ఇందిరా గాంధిని కలుసుకున్నారు.

నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని ఆయన కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ మురార్జీదేశాయ్‌ని మంత్రివర్గంలో చేర్చుకొనాలని, ఆయన సీనియారిటిని గుర్తించాలని కూడా ఇందిరను గుప్తా కోరారట.

శ్రీ గుప్తా నేడు వర్కింగ్ కమిటీ సమావేశానంతరం శ్రీ మురార్జీని కూడా కలుసుకుని ఏకగ్రీవంగా నాయకుని ఎన్నిక జరగవలసిన ఆవశ్యకతను వివరించారట.



లార్డ్ మౌంట్‌బాటెన్ ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధిని కలుసుకున్నప్పుడు అక్కడి "విజిటర్స్ బుక్" లో సంతకం చేస్తున్నారు

ఉత్తర ప్రదేశ్‌లో కొత్త మంత్రివర్గం

కాంగ్రెసు పార్టీకి హెచ్చు అవకాశాలు

లక్నో, మార్చి 9— ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి హెచ్చు అవకాశాలు కానవస్తున్నవి.

కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ సి. బి. గుప్తా మరి కొందరు సీనియర్ నాయకులను తీసుకొని నిన్న రాత్రి రాష్ట్ర గవర్నర్ శ్రీ విశ్వనాథదాస్‌ను రెండుసార్లు కలుసుకొన్నారు.

మొత్తం 425 మంది సభ్యులుగల రాష్ట్ర శాసన సభలో తనను బలపరుస్తున్న 222 మంది సభ్యుల జాబితాను సమర్పించారు.

ప్రతిపక్షంతో ఏర్పాటైన సంయుక్త విధాయక దళ్ మొన్న గవర్నరును కలుసుకొని తమను 215 మంది బలపరుస్తున్నారని చెప్పారు.

ప్రతి పక్ష సభ్యులలో ముఖ్యంగా ఇండిపెండెంట్లలో కొంత మార్పు వస్తున్నట్టు జాతీయ సమాచారం వల్ల తెలుస్తున్నది.

సంయుక్త విధాయక దళ్ నాయకుడు శ్రీ రామచంద్ర వికాల్ నిన్న గవర్నర్‌ను కలుసుకొని ప్రభుత్వాన్ని త్వరలో ఏర్పాటు చేయడానికి తమకు అవకాశం కల్పించాలని, ఆత్యం చేసిన పక్షంలో తాము మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశాలు సన్నగిలవచ్చునని చెప్పారు.

అణ్వస్త్రాల దాడినుంచి ఇండియాకు భద్రత

అగ్రరాజ్యాల హామీ అసాధ్యం కాదని బ్రిటిష్ నిరాయుధీకరణ మంత్రి వివరణ

లండన్, మార్చి 9—

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందానికి ఇండియా అంగీకరించిన పక్షంలో, అణ్వస్త్రదాడి బెదరింపుల నుంచి రక్షణ కల్పించగలమని ఇండియాకు హామీనివ్వడం అసాధ్యంకాదని బ్రిటిష్ నిరాయుధీకరణ మంత్రి లార్డు చాఫాంట్ నిన్నరాత్రి చెప్పారు.

ఎగువసభలో నిరాయుధీకరణపై చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ, అణ్వాస్త్రాలను సమకూర్చుకొన్నవైనా ఇండియాను బెదరించవచ్చునని, అంతేగాక ఈ ఒప్పందంపై చైనా సంతకాలు చేసేసూచనలు ఏమీ లేవని బ్రిటిష్ నిరాయుధీకరణ శాఖ మంత్రి చెప్పాడు.

గత మాసంలో జనీవా నిరాయుధీకరణ సభ వాయిదా పడినప్పటి నుంచి ఈ సమస్యపై వివిధ రాజ్యాల మధ్య సంప్రతింపులు జరిగినవని, సోవియెట్ యూనియన్, పశ్చిమ రాజ్యాల మధ్య చాలావరకు అంగీకారం కుదిరినదని లార్డు చాఫాంట్ పేర్కొన్నారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందంపై సంతకాలు చేయడం ద్వారా వారి పొర కార్యకలాపాలలో ఇతరుల జోక్యం వుండబోదని అణ్వస్త్ర రహిత రాజ్యాలకు స్పష్టం చేయడం ద్వారా అణ్వస్త్ర రాజ్యాల వారి భయాందోళనలను తొలగించాలని ఆయన అన్నారు.

కేరళలో ఆహార పరిస్థితి

అధికారులతో ముఖ్యమంత్రి చర్చలు

తిరువేంద్రం, మార్చి 9— కేరళ మంత్రివర్గం రేపు సమావేశమై రాష్ట్రంలో ఆహార పరిస్థితినిగురించి చర్చించగలదని తెలుస్తున్నది.

ఈ ఉదయం ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్, ఆహార మంత్రి శ్రీమతి గౌరి అమ్మ్, ఆహారశాఖ అధికారులతో ఈ సమస్యపై చర్చలు జరిపారు.

ప్రభుత్వ ఆహార, వాణిజ్య సంస్థ జనరల్ మేనేజర్‌తో శ్రీ సంబూద్రిపాద్ లోగడనే చర్చలు జరిపారు.

ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఈనెల 10 వ తేదీ నుంచి ఢిల్లీలో సమావేశమై భిన్న రాష్ట్రాలలో ఏర్పడనున్న మిశ్రమ మంత్రివర్గాలను అనుసరించవలసిన విధానాన్ని రూపొందించగలదని పి.ఎస్.పి. అధ్యక్షుడు ఎస్.ఎం. గోరే తెలిపారు.

సుఖాడియా అస్వస్థత

న్యూఢిల్లీ, మార్చి 9— రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా అస్వస్థులుగా వున్నందున నిన్న రాత్రి వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చేరారు.

నిన్న అర్ధరాత్రి సమయంలో తనకు తల త్రిప్పుతున్నట్టు ఆయన అన్నారు.

ఆస్పత్రిలో డాక్టరు ఆయనను పరీక్షించి పూర్తి విశ్రాంతి గైకొనాలని సలహా ఇచ్చారు.

ఒకటి రెండు రోజులపాటు ఆయన వర్కింగ్‌హోంలో వుంటారు.

మాజీ మంత్రులపై అవినీతి ఆరోపణలు

దర్యాప్తు కమిషన్ నియామకానికి ఒరిస్సా కొత్త ప్రభుత్వం నిర్ణయం

భువనేశ్వర్, మార్చి 9—

1961 లో మధ్యంతరపు ఎన్నికలనుంచి నాల్గవ సాధారణ ఎన్నికలు జరిగేవరకు వున్న మంత్రులపైన, ఉన్నతాధికారులపైన వచ్చిన అవినీతి ఆరోపణల దర్యాప్తుకు కమిషన్ నియమించాలని ఒరిస్సా స్వతంత్ర-జనకాంగ్రెసు మిశ్రమ మంత్రివర్గం నిన్న నిర్ణయించినది.

ఒరిస్సా మంత్రివర్గం సమావేశం అనంతరం అధికార ప్రతినిధి ఈ విషయం వెల్లడించారు. ఈ నెలాఖరులోపు కమిషన్ నియామకానికి వీలుగా చర్యణ గైకొనాలని మంత్రివర్గం అధికారాలను అప్పగించినది.

ఒరిస్సా మంత్రుల వేతనాలను తగ్గించే సమస్యలేదని ముఖ్యమంత్రి శ్రీ ఆర్.ఎన్. సింగ్‌దేవ్ నిన్న పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

ఇటి చర్యలతో కీర్తి సంపాదించాలనే సంకల్పం తనకులేదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి పదవీ స్వీకారం అనంతరం శ్రీ సింగ్‌దేవ్ ఆకాశవాణి కటక్ కేంద్రం నుంచి ప్రజలకు ప్రత్యేక సందేశమిస్తూ, రాష్ట్రంలో పటిష్టమైన పరిపాలన ఏర్పాటుకు కృషి జరగగలదని అన్నారు.

పరిపాలనలో ఆలస్యం నివారణకు చర్యలు గైకొనడం జరగగలదని ఆయన అన్నారు.

భూమి శిస్తుకు చర్యలు గైకొనగలమని, అంబుడ్స్‌మన్ పద్ధతిలో అవినీతి నిర్మూలనకు కమిషన్ నియామకం జరగగలదని శ్రీ సింగ్‌దేవ్ హామీ నిచ్చారు.

అభివృద్ధి కార్యకలాపాలపై రాష్ట్రాల చర్చలు

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సూచన

కలకత్తా, మార్చి 9— వివిధ రాష్ట్రాలలో అభివృద్ధి కార్యక్రమాలపై అంతర్ రాష్ట్రీయ స్థాయిలో చర్చలు జరగడం సముచితం కాగలదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ సూచించారు.

అధికార ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ ముఖ్యంగా కాంగ్రెసేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలకే యిది ఉద్దేశింపబడినా, కాంగ్రెసు మంత్రివర్గాలున్న రాష్ట్రాలకు కూడా వర్తించగలదన్నారు.

సమష్టి కార్యక్రమం

ఒరిస్సా మంత్రివర్గం చర్చ

భువనేశ్వర్, మార్చి 9— ఒరిస్సా మంత్రివర్గం నిన్న సాయంత్రం సమావేశమై మంత్రివర్గంలోని ఇరువదొకటవారు అమోదించిన 21 అంశాలుగల సమష్టికార్యక్రమాన్ని అమలుపరచడాన్ని గురించి చర్చించింది.

కట్టుదిట్టంగా శాంతి భద్రతల పరిరక్షణ, అవినీతి నిర్మూలన, భూమిశిస్తురద్దు, ప్రజలపై పన్నులభారం తగ్గించడం, పరిపాలనా వ్యవహారాలలో జాప్యాన్ని నివారించడం వంటివి ఈ అంశాలలో వున్నవి.

మైసూరుమంత్రివర్గం

12 లేక 13 మంది క్యాబినెట్ మంత్రులు వుండగలరట

న్యూఢిల్లీ, మార్చి 9— మైసూరు కొత్త మంత్రివర్గంలో 12 లేదా 13 మంది మంత్రులు, ఎనిమిది లేక తొమ్మిది మంది ఉపమంత్రులు వుండగలరని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడు చెప్పారు.

యువకులను, కొత్తవారిని ఉప మంత్రులుగా నియమించడానికి యత్నించగలనని నిజలింగప్ప అన్నారు.

మైసూరు మంత్రివర్గ సభ్యుల జాబితాకు తుదిరూపమిచ్చే విషయమై శ్రీ నిజలింగప్ప నిన్న కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్‌తోను ప్రధాని ఇందిరతోను చర్చించారు.

తాను బెంగుళూరు వెళ్లిన తర్వాత జాబితాను ప్రకటించగలనని నిజలింగప్ప అన్నారు.

నాథ్ పాయ్‌కి విశ్రాంతి అవసరమని డాక్టర్ల సలహా

న్యూఢిల్లీ, మార్చి 9 — పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ (పి. ఎస్. సి.)ని నిన్న సాయంత్రం వెల్లింగ్టన్ నర్సింగ్ హోమ్‌లోని డాక్టర్లు పరీక్షించి కొద్దిరోజుల పాటు ఆయన పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సలహా యిచ్చారు.

ఎక్కువగా పనిచేయడంవల్ల ఆయన బాగా అలసిపోయారు.

నవంబరులో కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

వర్కింగ్ కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 9—

ఈ సంవత్సరం ఆఖరులో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నిక జరపాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు నిర్ణయించింది.

వర్కింగ్ కమిటీ ఆమోదించిన టైమ్‌టేబిల్ ప్రకారం ఈ ఎన్నిక ఐదులక్షల నవంబరు 26వ తేదీన జరగవచ్చు. ఎ. ఐ. సి. సి. సభ్యుల ఎన్నిక కూడా అదే రోజున జరగగలదు.

కృతజ్ఞతాభివందనములు
కాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గపు ఎన్నికలలో నన్ను గెలిపించి విజయము చేకూర్చి, మీకందరకు సేవచేయు భాగ్యము నాకు కల్పించినందులకు ఓటరు మహాశయులందరికిని నా కృతజ్ఞతాభివందనముల నర్పించుచున్నాను
బొజ్జల గంగ సుబ్బరామిరెడ్డి,
ఉరందూరు

"జాతస్య మరణమ్ ధ్రువమ్"
తి. 4-3-67 శనివారం మా తండ్రి గారయిన ముసునూరి సాంబశివరావుగారు తమ 37 వ ఏట తెనాలి తాలూకా ఎడ్లపల్లిలో స్వర్గస్థులైనారు. 13-3-67 సోమవారం ఎడ్లపల్లిలో పెద్దకర్మ జరుపబడును.
ఇట్లు
ముసునూరి రాజేంద్రప్రసాద్,
యడ్లపల్లి.



కృతజ్ఞతలు
ఈ నెల 2 వ తేదీన
మా చిరంజీవి సౌభాగ్యవతి విజయశ్రీని
చి॥ వెంకట అప్పారావు (B. E. Final) సకుమారు
చిరంజీవి సౌభాగ్యవతి సామ్రాజ్యలక్ష్మిని
చి॥ బసవపున్నయ్య (B. Tech 4th)
కుసూయిచ్చి తెనాలి తాలూకా మొసలిపాడులో వివాహ మహోత్సవములు జరిపించిన సందర్భములో — స్వయముగా విచ్చేసిన బంధు మిత్రులకూ, శుభాకాంక్షలను అందజేసిన పెద్దలకూ మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు. ఇట్లు,
గుమ్మడి వెంకటేశ్వరరావు,
,, లక్ష్మీ సరస్వతి.

కృతజ్ఞత
గుంటూరుజిల్లా, చిలకలూరిపేట నియోజకవర్గంనుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో స్వతంత్రపార్టీ అభ్యర్థినైన నాకు విజయము చేకూర్చిన ఓటరు మహాశయులకు, అవిరళ కృషి సల్పిన అసంఖ్యాక కార్యకర్తలకు, తదితర పెద్దలకు, అభిమానులకు నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలి ఘటిస్తున్నాను త్వరలో మిమ్మలను కలుసుకొనగలను. మీ
మరిపూడి
రందిమళ్ళ బుచ్చయ్య.

అంపశయ్యపై ఆహార ధాన్యాల ధరల తగ్గుముఖం

అమృతసర్, మార్చి 9— పంజాబ్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయడంతో ఆహారధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టినవి.

గోధుమ ధర క్వింటాల్‌కు 15 రూపాయలు, జొన్న ధర క్వింటాల్‌కు నాలుగు రూపాయలు తగ్గినవి.

కొత్త మంత్రివర్గం ఏర్పాటు సందర్భంలో శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీవారు స్వర్ణదేవాలయాన్ని దీపాలతో అలంకరించారు.

1967 మార్చి 10 శుక్రవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ బహుళ చతుర్దశి
చతుర్దశి : ఉ॥ 7-42 శతభిషం : రా॥ 8-27
వర్జ్యం : తె॥ 3-28 నుంచి 5-13 వరకు

• • •

1967 మార్చి 11 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ అమావాస్య
అమావాస్య : ఉ॥ 9-19 పూర్వాభాద్ర : రా॥ 10-42
వర్జ్యం : లేదు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

పంజాబులో కొత్త ప్రభుత్వం

రాజస్థాన్‌లోవలె రగడ లేకుండా పంజాబులో కొత్త ప్రభుత్వపు నిర్మాణం ప్రశాంతంగా జరిగిపోవడం హర్షించదగిందే ఇందుకు గవర్నరును, కాంగ్రెసు, కాంగ్రెసేతర పక్షాలన్నిటిని అభినందించాలి.

రగడ జరగడానికి కారణమైన పరిస్థితులన్నీ పంజాబులో కూడా వున్నాయి. రాజస్థాన్‌లోవలెనే పంజాబులో సయితం కాంగ్రెసు పెద పార్టీగా ఎన్నికైందే తప్ప, తనంతట ప్రభుత్వాన్ని స్థాపించడాని కవసరమైన అధిక సంఖ్యాబలాన్ని ఆర్జించుకోలేక పోయింది. 104 గురు సభ్యులు గల శాసనసభలో కాంగ్రెసుకు వచ్చిన స్థానాలు 48 మాత్రమే. మరొక నలుగు రైదుగురు ఇండిపెండెంటులను కలుపుకుంటే అది ప్రభుత్వాన్ని స్థాపించే పరిస్థితిలో వుండేది అయితే, ఈ ప్రయత్నంలో కాంగ్రెసు విఫలమైంది అప్పటికీ అది మంత్రివర్గ నిర్మాణావకాశం తనకే ముందుగా ఇవ్వాలని పట్టుపట్టి వుండవచ్చు కాని, అది ఆ పొరబాటు చేయలేదు అసలు దాని లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికవిషయమే ఒక సమస్యగా మారింది ఎంతో రభస జరిగిన తర్వాతగాని, శ్రీ రారెవాలా ఎన్నిక జరగలేదు ఈ పరిస్థితిలో తాను మంత్రివర్గ నిర్మాణానికి యత్నించడం క్షేమం కాదని తలచి, తాను అందుకు సిద్ధంగా లేనట్టు గవర్నరుకు శ్రీ రారెవాలా తెలియజేయడం జరిగింది

పంజాబులో ఇప్పుడు మిశ్రమ ప్రభుత్వం ఏర్పడింది సంత్‌ఫతేసింగ్ వర్గానికి చెందిన అకాలీదళ నాయకుడు శ్రీ గుర్నామ్ సింగ్ ఆధ్వర్యాన మిగిలిన రాజకీయ పక్షాలన్నీ యునైటెడ్ ఫ్రంటును ఏర్పరుచుకున్నాయి ఈ ఫ్రంటుకు ఆరుగురు ఇండిపెండెంటులతో కలిపి మెజారిటీ వున్నట్టు ధ్రువపడినందున గవర్నరు మంత్రివర్గ ని ర్మాణానికి దాని నాయకుని ఆహ్వానించడం, మిశ్రమ ప్రభుత్వం ఏర్పడడం జరిగింది

యునైటెడ్ ఫ్రంటుకు ప్రస్తుతానికి మెజారిటీ వున్నమాట నిజమే కాని, అది ఎన్నాళ్లు సమైక్యంగా వ వహరించగలదో చూడవలసిందే కాంగ్రెసు స్థానంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని సంస్థాపించాలన్న ఆరాటంతో విభిన్న లక్ష్యాలుగల పెక్కు పార్టీలు ఫ్రంటుగా ఏర్పడ్డాయి వీటిలో ఒకదాని కొకటి బొత్తిగా సరిపడని రెండు అకాలీ వర్గాలు, రెండు కమ్యూనిస్టు పార్టీలు, వీటితో విభేదించే జన సంఘం మొదలైనవి వున్నాయి. అవినీతి నిర్మూలన తమ ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నట్టు ఫ్రంటు ప్రకటించింది అవినీతి నిర్మూలన అవశ్యం జరగవలసిందే కాని, ఆర్థిక రంగంలో కూడా అది సాధించే అభివృద్ధినిబట్టి ప్రజలు దాని మంచి చెడ్డలను బేరీజు వేస్తారు.

ప్రతిపక్షంగా వ్యవహరించడానికి నిర్ణయించడంలో కాంగ్రెసు మంచి పనే చేసింది. మెజారిటీకి అయిదు స్థానాలు మాత్రమే తక్కువ కనుక దాని సంఖ్యాబలం కూడా త్రోసిపుచ్చదగింది కాదు బాధ్యతాయుతమైన ప్రతిపక్షం ఏవిధంగా వ్యవహరించవలసి వుందో స్వయంగా ఆచరణలో చూపించే అవకాశం కాంగ్రెసుకు కలిగింది ఈ అవకాశాన్ని అది సద్వినియోగం చేసుకుంటే పోయిన ప్రతిష్ఠను తిరిగి సంపాదించుకొనడంలో కూడా అది కృతకృత్యం కావచ్చు.

పంజాబులోనే కాదు; కాంగ్రెసు ప్రతిపక్షంగా వుండవలసివచ్చిన ఇతర రాష్ట్రాలలో కూడా దాని కొక మహదవకాశం లభించినట్టు భావించాలి. పరసగా ఇరువదేళ్ళు ప్రభుత్వాధికారం చెలాయించడం దాన్ని నైతికంగా క్రుంగదీసింది పదవీ వ్యామోహితులకు, స్వార్థపరులకు, అవకాశ వాదులకు, దాని సిద్ధాంతాలపై ఏమాత్రం విశ్వాసం లేనివారికి అది ఆలవాలమైంది అందువల్ల అది ప్రభుత్వంనుంచి కొంతకాలం తప్పుకుంటే ఇట్టివారు దాన్ని విడిచిపోవడానికి, అది ప్రజాహితం కావడానికి, ఒక రాజకీయ పక్షంగా బలపడడానికి అవకాశం కలుగుతుంది.

రాజస్థాన్‌లో కాంగ్రెసు ఇట్టి అవకాశాన్ని జారవిడుచుకొనడం, తొందరపడి మంత్రివర్గ నిర్మాణానికి ఉద్యమించడం ఎంతైనా శోచనీయం. దీనివల్ల ప్రజల ప్రేమానురాగాల బలంతో ప్రారంభం కావలసిన ప్రభుత్వం అల్లల్లు. ఆందోళనలమధ్య ప్రారంభమైంది. ఒకప్రక్క ఖచ్చితమైన మెజారిటీ లేకుండా. మరొక ప్రక్క ప్రతిపక్షాల విద్వేషానికి గురియై ప్రభుత్వాన్ని స్థాపించి శ్రీ సుఖాడియా ఏమి బావుకోనున్నదీ ఆయనకే తెలియాలి.

ముద్రణ పరిశ్రమ

ప్రపంచాన్ని మధ్యయుగాలనాటి అంధకారం నుంచి ఆధునిక యుగపు వెలుగులోకి తీసుకు రావడంలో విశేషంగా తోడ్పడిన వాటిలో ముద్రణను ముందుగా పేర్కొనాలి పుస్తక ముద్రణ, పత్రికా ముద్రణ ఇవే ఆధునికయుగం ఆవిర్భావానికి ఎక్కువగా కారణభూతమైనాయి

మరి పెక్కు విషయాలలో వలెనే ముద్రణ విషయంలో కూడా ఇండియా పాశ్చాత్యదేశాలకంటె ఎంతో వెనుకబడి వున్నది. అది మన ప్రధాన పరిశ్రమలలో ఒకటి కావచ్చుగాని, ప్రధాన పరిశ్రమకు అవసరమైన అన్ని హంగులను ఇంకా సంతరించుకోలేదు విద్యావంతుల సంఖ్య తక్కువ కావడం ఇందుకు ఒక కారణం కావచ్చు గాని, అది ముఖ్యకారణంమాత్రం కాదు మన విద్యావంతులకు సరిపడిన, అవసరమైన పుస్తకాలనైనా మనం అందివ్వలేకపోతున్నాము. ముఖ్యంగా చౌకలో, నాణ్యమైన ముద్రణతో పుస్తకాలను అందించలేకపోతున్నాము

ముద్రణ పరిశ్రమ మన దేశంలో ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి కొన్ని నిర్ణయాలకు రావడానికి గాను మద్రాసులో గురువారంనాడు ప్రారంభమై మూడు రోజుల పాటు ముద్రాపకుల మహాసభ జరుగుతున్నది ముద్రణ యంత్ర సామగ్రి, ఇతర పరికరాల విషయంలో, ముఖ్యంగా తగు పరిమాణంలో, ప్రమాణంలో కాగితాన్ని సంపాదించుకొనడంలో చిక్కుల దగ్గిర నుంచి ముద్రణను ఒక లలిత కళగా అభివృద్ధి చేయడానికి మార్గాల వరకు వివిధ సమస్యలను మహాసభ చర్చించనున్నది.

ముద్రణ పరిశ్రమ విషయంలో మొత్తం దేశమే వెనుకబడి వుండగా ఆంధ్రప్రదేశ్ మరింత వెనుకబడి వున్నది. మన రాష్ట్రంలో తగినన్ని ముద్రణాలయాలు— ఆధునిక సౌకర్యాలు కలిగినవి—లేక ఒక పెద్ద పరిశ్రమగా కాక దాదాపు కుటీర పరిశ్రమగా మాత్రమే ముద్రణ జరుగుతున్నది. నానాటికి పెరుగుతున్న విద్యావంతుల సంఖ్యకు తగినంతగా, చౌకలో పుస్తకాలను మనం అందించలేకపోతున్నాము. ముద్రణలో నాణ్యం కూడా కొరవడి అందమైన తెలుగు భాషకు, లిపికి అపచారం జరుగుతున్నది. మద్రాసులో జరుగుతున్న మహాసభ ఫలితంగా మనవారిలో ముద్రణ విషయమై ఇతోధిక శ్రద్ధాసక్తులు కలగగలవని ఆశించవచ్చు

ఈ మహాసభ మద్రాసులో జరుగుతున్న సందర్భంలోనే ప్రసిద్ధుడైన కెనడియన్ ప్రచురణ కర్త లార్డ్ థాంప్సన్ ఢిల్లీలో స్థాపిస్తున్న ఒక ఆధునిక ముద్రణాలయానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ప్రారంభోత్సవం చేయడం ఒక విశేషం నూటికి పైగా పత్రికలకు, యాభైకి పైగా టెలివిజన్ కేంద్రాలకు, ఎన్నో ముద్రణాలయాలకు అధిపతి అయిన లార్డ్ థాంప్సన్ ఢిల్లీలో స్థాపించిన ముద్రణాలయం నుంచి మనదేశానికి అవసరమైన సాంకేతిక పుస్తకాలను, ఇతర పాఠ్య గ్రంథాలను నవీన పద్ధతులలో, చౌకలో ప్రచురించాలని సంకల్పిస్తున్నాడట అక్కడ మన దేశీయులకు ముద్రణలో సాంకేతిక శిక్షణ ఇవ్వాలని కూడా ఆయన తలపోస్తున్నాడట సాంకేతిక విద్యాభివృద్ధికి మనం చేస్తున్న ప్రయత్నాలకు ఆయన సంకల్పం దోహదకారి కాగలదనే ఆశించాలి. దీనిద్వారా మన ముద్రణ పరిశ్రమలోనే ఒక నిర్మాణాత్మకమైన విప్లవం రాగలదనికూడా ఆశించవచ్చు

డి. ఎమ్. కె.—ఎలా విజయం సాధించింది?

ఈ ఎన్నికలలో అందరి దృష్టిని ఆకర్షించింది ద్రవిడ మున్నేట్ర కజగం. మద్రాసు రాష్ట్రంలో మంత్రివర్గ నిర్మాణానికి అవసరమైన మెజారిటి దానికి లభించగలదని ఎవ్వరూ కలలోనైనా ఊహించలేదు.

డి. ఎమ్. కె ను గురించిన ఈ అంచనాను అర్థంచేసుకోవచ్చు. శ్రీ ఇ.వి. రామస్వామినాయకర్ నాయకత్వంలో గల ద్రవిడ కజగం నుంచి 1951 సెప్టెంబర్ 17వ తేదీన శ్రీ అన్నాదురై బయటికి వచ్చి ద్రవిడ మున్నేట్ర కజగంను స్థాపించాడు. ఇది మొదటి జనరల్ ఎన్నికలముందు జరిగింది. అన్ని పార్టీలవలెనే డి.ఎమ్.కె కూడా అప్పట్లో తనకు అసెంబ్లీలో అధికమైన స్థానాలు రాగలవని ఆశించింది. కాని, ఇతర ప్రతిపక్షాలకు వలెనే దాని ఆశలు కూడా వమ్ము అయినాయి. ఆ ఎన్నికలలో దానికి అసెంబ్లీలో పదకొండుసీట్లు వచ్చాయి. లోక సభ స్థానాన్ని ఒక్కటికూడా గెలుచుకోలేదు. 1957 జనరల్ ఎన్నికలలో కూడా ఈ పార్టీకి ఎద్దాగా సీట్లు రాలేదు. పోలయిన ఓట్లలో 14.6 శాతం రాగా, 15 సీట్లు మాత్రం లభించాయి.

మారిన అదృష్టం

1962 ఎన్నికలలో ఈ పార్టీ అదృష్టం మారింది. 15 సీట్ల నుంచి ఈ పార్టీబలం 50కి పెరిగింది ఓట్ల సంఖ్యకూడా 14.6 శాతం నుంచి 27 శాతానికి పెరిగాయి. ఇంతేకాక, లోకసభకు కూడా ఏడుగురు సభ్యులను పంపగలిగింది.

ఇక, నాలవ జనరల్ ఎన్నికలలో తన బలాన్ని అసెంబ్లీలో 50 స్థానాల నుంచి నూరింటికి పెంచుకోవాలని ఈ పార్టీ ఆశించింది. అందువల్ల. మొత్తం 234 స్థానాలలో అది 173 స్థానాలకు పోటీ చేసింది. తమాషా ఏమంటే దానికి 138 స్థానాలు లభించాయి. 40.8 శాతం ఓట్లు కూడా వచ్చాయి. పోటీ చేసిన స్థానాలలో దానికి 80 శాతం సీట్లు వచ్చినవన్నమాట. ఇంతేకాక, 34 లోకసభ స్థానాలలో దానికి 25 వచ్చాయి. అది పోటీచేసిన 25 స్థానాలు వచ్చినవన్నమాట.

నిజానికి, ఈ పార్టి కేవలం విద్వేషంపై ఆధారపడినట్టిది. ఉత్తరాదిలో నివసించే ఆర్యులు, దక్షిణాదిలో వుండే ద్రవిడులు వేరేరు జాతుల వారని, ఆర్యులు ద్రావిడులను ఆణచివేస్తున్నారని ద్రవిడ కజగం నాయకుడు శ్రీ రామస్వామి నాయకర్ ఒక సిద్ధాంతాన్ని లేవదీశాడు. తన వాదాన్ని బలపరచుకోడానికి ఆయన దాదాపు రెండు వందల పుస్తకాలను వ్రాశాడు. శ్రీ నాయకర్ అంతకు పూర్వం అచ్చమైన కాంగ్రెసు వాది. కొంతకాలం తమిళనాడు కాంగ్రెసు కమిటీకి అధ్యక్షుడుగా కూడా వున్నాడు. ఆయన వాదం ప్రకారం రావణుడు ద్రవిడ వీరుడని, రాముడు ఎక్కడి నుంచో వచ్చిన ఆర్య దురాక్రమణ దారుడని.

శ్రీ అన్నాదురైని శ్రీ నాయకర్ తన పార్టీలోకి ఆకర్షించి, ఆయనను మంచి వక్తగాను, ప్రజా నాయకుడుగాను తయారుచేశాడు. అయితే అన్నాదురైకి స్వయం వ్యక్తిత్వంవుంది అందువల్ల, నాయకర్‌కు, ఆయనకు అభిప్రాయ భేదాలు వచ్చాయి.

పెరియార్-అన్నాదురై విభేదాలు

ఇండియాకు స్వాతంత్ర్యంవచ్చిన 1947 ఆగస్టు 15వతేదీ దుర్దినమని, ఆరోజున ద్రావిడులు సంతాప దినంగా ఆరిపాలని రామస్వామి నాయకర్ చేసిన ప్రకటనతో అన్నాదురైకి ఏకీభవించలేదు. ఇది పొరపాటన్నాడు. దేశానికి స్వాతంత్ర్యం వస్తే,అది అందరికి స్వాతంత్ర్యమే నని ఆయన వాదించాడు. జాతీయపతాక ఆర్యులదని, అది ఆర్యుల దురాక్రమణకు చిహ్నమని నాయకర్ వాదించి, దాన్ని తగలబెడడానికి ఉద్యమించినప్పుడు ఆయనతో అన్నాదురై ఏకీభవించలేదు. ఇద్దరిమధ్య విభేదాలు క్రమంగా పెరగసాగాయి. దానికితోడు శ్రీ నాయకర్ తనకు 70 సంవత్సరాలు దాటిన వయస్సులో ఒక బ్రాహ్మణ బాలికను

శ్రీ
ఏ. కె. వర్మ

వివాహం చేసుకొనడం అన్నాదురైకి మరింత కంటగింపు అయింది. 1951 సెప్టెంబర్ 17 వ తేదీన అన్నాదురై ద్రవిడ కజగం నుంచి బయటికి వచ్చి డి. ఎమ్. కె. ని స్థాపించాడు. ఆయనకు నాయకర్ సోదరుని కుమారుడైన సంపత్ తోడ్పాటు కూడా లభించింది.

ద్రవిడ ఉద్యమం దెబ్బతినకుండా చేయడానికే అన్నాదురై డి. ఎమ్. కె.ని స్థాపించాడు. ఆంధ్ర, తమిళ, కేరళ, కన్నడ రాష్ట్రాలు ఇండియన్ యూనియన్ నుంచి విడిపోవాలన్న ఆందోళన కొనసాగింది. కాని, అది ఫలించలేదు. అలాగే "ఉత్తరాదివారి" హిందీ భాషను వ్యతిరేకించడం జరిగింది. కాని, అది కూడా ఫలించలేదు."

డి. ఎమ్. కె. వ్యవస్థలోని కిటుకు

అయినా,కొలం గడిచినకొద్దీ డి.ఎమ్ కె. క్రమంగా బలపడసాగింది. ఈ పార్టీకి ఇప్పుడు తమిళనాడు అంతటా అయిదువేల శాఖలున్నాయి. కొన్ని దక్షిణ రాష్ట్రాలలో కూడా దానికి శాఖలున్నాయి. దీనికి మొత్తం అయిదు లక్షల మంది సభ్యులున్నారు. 25 మంది సభ్యులుంటే చాలు.డి.ఎం.కె. శాఖను స్థాపించవచ్చు. ఈ శాఖలన్నీ కలిసి జిల్లా శాఖను, అది 150 మంది జనరల్‌బాడీ సభ్యులను ఎన్నుకుంటాయి. జనరల్‌బాడీ ఒక కార్యవర్గాన్ని ఎన్నుకుంటుంది. అన్నాదురై ఈ పార్టీకి ప్రధాన కార్యదర్శి.

ఈ సంస్థను కళాత్మకమైన పద్ధతిలో, ఆకర్షణీయంగా తయారుచేశాడు శ్రీ అన్నాదురై. మద్రాసు రాష్ట్రంలో ఈ పార్టీ ప్రతిరోజు 130 నుంచి 150 వరకు సమావేశాలు జరుపుతుంటుంది. వక్తృత్వం ఈ పార్టీ నాయకత్వానికి ఒక నిచ్చెనమెట్టు అని చెప్పవచ్చు. ఈ నాయకుల ప్రసంగాలను వినడానికి ప్రజలు టిక్కెట్లు కొని వేలాదిగా హాజరవుతారు. ఇండియాలో ఇలా సభలకు టిక్కెట్లు పెట్టే పార్టీ ఇదొక్కటేనని చెప్పాలి. ఈ పార్టీకి ఇది మంచి ఆదాయమార్గం.

ఒక ప్రక్క ద్రవిడకజగం క్షీణించిపోతుండగా, డి. ఎం. కె. మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతూ వచ్చింది 1960లో శ్రీ నాయకర్ రాజ్యాంగాన్ని, ఇండియా చిత్రపటాలను దహనంచేసే కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు శ్రీ అన్నాదురై తన పార్టీని ఆ కార్యక్రమానికి దూరంగా వుంచాడు. అయితే, హిందీని జాతీయభాషగా విరివినిస్తూ రాజ్యాంగంలో వున్న పేజీని తగలబెట్టే కార్యక్రమాన్ని ఆయన చేపట్టాడు. అయితే, దీన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. పేర్చాటును కోరే పార్టీ ఎన్నికలలో పోటీ చేయరాదని ప్రభుత్వం నిర్ణయించగా, ప్రత్యేక ద్రవిడనాడు కావాలనే తన కోర్కెను డి.ఎం.కె. ఉపసంహరించుకున్నది. కాగా, ప్రాంతీయ ప్రయోజనాలను, పీడిత ప్రజలకు సమానావకాశాలను కోరే పార్టీగా మాత్రమే డి.ఎం.కె. పరిణమించింది.

డి. ఎం. కె. లక్ష్యాలు

ఇప్పుడు ఈ పార్టీ లక్ష్యాలివి :

అందరికీ సమానావకాశాలతో ఇండియన్ యూనియన్‌లో భాగంగా నాలుగు దక్షిణాది రాష్ట్రాలతోను ఒకసోషలిస్టు సమాజాన్ని ఏర్పాటు చేయడం; భూమి లేనివారికి భూమిని తిరిగి పంచడం; బ్యాంకులు, రవాణా సాధనాలు, పరిశ్రమలను జాతీయంచేయడం; ఇంగ్లీషునే లింకుభాషగా కొనసాగించడం; హిందీని అధికారభాష చేయకుండా వుండడం; అఖిలభారత కామన్ మార్కెట్టును స్థాపించడం; చైనా దురాక్రమణను మరింత పటిష్ఠంగా ఎదుర్కొనడానికి వీలుగా మన అతిన విధానంలో మార్పులు తీసుకురావడం.

రాజాజీ విచిత్రపాత్ర

తమాషా ఏమంటే పోషలిజాన్ని, జాతీయ కరణలను వ్యతిరేకించే రాజాజీ - ఒకప్పుడు కాంగ్రెసు అగ్రనాయకుడైన రాజాజీ-డి. ఎమ్. కె.ని బలపరుస్తున్నాడు. అలాగే కాంగ్రెసును తీవ్రంగా ద్వేషించే శ్రీ రామస్వామి నాయకర్‌గారి ద్రవిడ కజగం కాంగ్రెసును బలపరుస్తున్నది.

వార్తల వ్యక్తి

ఇరాక్ విదేశాంగ మంత్రి

డాక్టర్ అల్ పచాచీ

ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న ఇరాక్ విదేశాంగ మంత్రి డాక్టర్ అద్నాన్ అల్ పచాచీ ఇరాక్‌లోని ఉన్నత కుటుంబానికి చెందినవాడు ఆయన కుటుంబ సభ్యులందరు రాజనీతిజ్ఞులే. ఆయన తండ్రి, పినతండ్రి, పిల్లనిచ్చిన మామగారు ఒకప్పుడు ఇరాక్ ప్రధాని పదవిని నిర్వహించినవారే. మరి, పచాచీ కూడా రాజనీతిజ్ఞుడు కావడంలో ఆశ్చర్యమేమున్నది ?

శ్రీ పచాచీ 1923లో ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోజన్మించాడు. వాషింగ్టన్‌లోని జార్జిటౌన్ యూనివర్శిటీలో ఆయన స్కూల్ ఆఫ్ ఫారిన్ సర్వీస్‌లో అంతర్జాతీయ సంబంధాలలో బి. హెచ్. డి. డిగ్రీ పొందినారు. ఆ తర్వాత ఆయన తన దేశ విదేశాంగ శాఖలో కార్యదర్శిగా ప్రవేశించి,కొంతకాలం అమెరికాలోని రాయబారి కార్యాలయంలో పనిచేశాడు.

కష్టమైన అంతర్జాతీయ సంబంధాలను సులభంగా ఆకళింపు చేసుకొనగలిగడంలో ఆయన తన ఉన్నతాధికారుల మెప్పును సంపాదించి, సమితిలో ఇరాక్ శాశ్వత ప్రతినిధిగా నియమింపబడ్డారు.

సమితి సమావేశాలలో పచాచీ ప్రసంగాలను సభ్యులు గౌరవంతో, ఆసక్తితో వింటారట. క్యూబా సంక్షోభ లో అమెరికా విపరీతిస్తూ ఆయన చేసిన ప్రసంగాన్ని హవానా రేడియో ఎదేపదే దారద మంత్రంవలె ప్రసారం చేసింది.

డాక్టర్ పచాచీ మంచివక్త. నోట్సు లేకుండానే ఆయన అనర్గళంగా గంటల తరబడి ప్రసంగించగలడట. అందువల్లనే, ఆయన ప్రతిభా విశేషాలు ఆ నాటి సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డ్‌ను ఆకర్షించగా, కాంగో సంక్షోభ సమయంలో సమితి ప్రత్యేక రాజకీయ వ్యవహారాల సంబంధ కార్యదర్శిపదవి నిర్వహణకు శ్రీ పచాచీని పంపవలసిందిగా ఇరాక్ ప్రభుత్వాన్ని కోరాడు. అందుకు అది అంగీకరించింది.

1965 లో శ్రీ పచాచి ఇరాక్ విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి పదవిని స్వీకరించి, అనతికాలంలోనే క్యాబినెట్ మంత్రి అయినాడు.

పొరుగుదేశాలతో మైత్రిపూర్వక సంబంధాలను, అరబ్ లీగ్‌లోని ఇతర రాజ్యాలతో సమానపాయాలో సుహృద్భావ పూర్వక సంబంధాలను దృఢంచేసి ఇరాక్ కొత్త పదేశాంగ నీతికి శ్రీ పచాచీయే మూల పురుషుడని చెప్పవచ్చు.

ఆకర్షణీయమైన దుస్తులు ధరించడం శ్రీ పచాచీకి నచ్చదు. ఆయన ఒక పెద్ద వ్యాపారసంస్థ మేనేజరుగా ఒక్కగా రాజీస్తారని ఆయనను చూచినవారు అంటారు. మరి, రాజకీయాలు మాత్రం వ్యాపారంకాదా? తమ భావాలను ఆకర్షణీయమైన రూపం కల్పించి, వాటిని ఇతరులకు అమ్ముజూపడం మాత్రం వ్యాపారం కాదా?

కాస్త్రీదు సంగీత మంటే-మ్యాంగా "బాచ్" సంగీతం వినడమంటే డాక్టర్ పచాచీకి చాలా ఆసక్తి.

ఆయన వయస్సు 44 సంవత్సరాలే.

— టి

పదవుల సంక్రాంతి: పరీక్షల సంక్రాంతి

ప్రజలకు సంవత్సరానికొకసారి సంక్రాంతి వస్తుంది!... రాజకీయ వేత్తలకు అయిదు సంవత్సరాలకొకసారి వస్తుంది.

అసలు సంక్రాంతికి ఇటు వాకిట్లూ అలికి ముగ్గు కొట్టి, ముగ్గులు పెట్టుకున్నట్టుగా- రాజకీయవేత్తలు తమ మనస్సులు పేరిటి పాతగొడలను గీకి శాఖాలికంగా సున్నం కొట్టు కొంటారు. "ముందుసంగతి" ఆలోచిస్తూ ముగ్గులు పెట్టకొంటారు.

పదవుల సంక్రాంతి

ముఖ్యంగా, తాము గడించిన అనుభవంలో వున్న చెడూ, తీపిని కలిపి పేపపువ్వు పప్పుడిలాగా నంజుకొంటారు ఓటర్ల దగ్గరికి వెళ్ళినప్పుడు "దూ. దూ బనవన్న"ల లాగా ప్రతి విషయానికీ తలలూపుతారు. నమ్రత పేరిట మెడ గంటలు మోగిస్తారు.

చేటలో బియ్యంలాగా, వోటుకోసం అరాటపడతారు. "అయ్యగారికి దణ్ణంపెట్టు" అనే యజమాని మాటవిని గంగిరెద్దు కుడికాలు ఎత్తుతుంది. అలాగే "అధికార పిపాస"

రావూరు

హెచ్చరిక వినే వోటరుకు నమస్కరిస్తారు. దీన్ని "పదవుల సంక్రాంతి" అనవచ్చు నిజానికి.

ఓట్ల సంపాదనలో కృతకృత్యులైనవాళ్ళు పదవుల పేరిట "పులగం"కోసం ఎగబడడం కూడా తప్పు. కాని ఈ "పులగం" అందరికి అందదు పాపం. కొత్త మంత్రులు సంక్రాంతి బొమ్మలలాగా బల్లలమీద ఎక్కుకూర్చు. ప్రతి రాష్ట్రానికి ఇటు కేంద్రానికి ఈ బొమ్మల కొలువు వుంటుంది.

ఎన్నో బొమ్మలు ఈ బల్ల లెక్కాలని ప్రయత్నిస్తాయి, కొన్ని ఎన్నికల పోటీలోనే విరిగిపోతాయి...కొన్ని వికలం కూడా అవుతాయి. తక్కిన బొమ్మలన్నీ బల్లఎక్కాలని ఎంతో ప్రయత్నిస్తాయి.

సచ్చిన బొమ్మలు:నవ్వే బొమ్మలు

కాని బొమ్మల అలంకరణ బాధ్యతంతా పార్టీ నాయకునిది. ఆయన పాతవాటిలో కొన్నిటిని తీసి బుట్టలో పారెయ్యవచ్చు. తన వంక చూచి నవ్వేవాటిని, నమస్కరించే వాటిని, తన చుట్టూ నిత్యప్రదక్షిణలు చేసే వాటిని, తనకు సచ్చిన వాటిని, తన నాయకత్వాన్నిమెచ్చేవాటిని కొన్నిటిని కొలువులో చేర్చవచ్చు.

ఈ సంవత్సరం పదవుల సంక్రాతి చాలా బల్ల లోనిగా వుండిపోయింది. అక్కడకూడా కాంగ్రెసు బొమ్మలన్నింటినీ బుట్టలోవేసి కొత్త బొమ్మ లెక్కాయి బల్లమీద. అయితే ఇవన్నీ ఒకే తరగతి బొమ్మలున్నాయి- రకరకాలవి వున్నాయి. ముస్లిం బొమ్మలకుకూడా బల్లమీద స్థానం ఏర్పడింది. ఈ బల్లమీద ఒక దంపతుల ఇంట వుండడం ప్రత్యేకత.

పాతబొమ్మలకు రంగులు

ఎన్నికల సమయంలో ఓటర్లు మహా శిల్పులుగా రూపొందుతూ వుంటారు.

ఒకప్పుడు పాతబొమ్మల సంగతి వట్టింపు కోరు. ఒకప్పుడు పాతవాటికి రంగులు మిద ఈ బల్ల అమ్మకం బల్లలాగా వుండిగాని- అలంకరించిన బల్లలాగా లేదు. ఈ బొమ్మలలో - అన్నదమ్ముల ఇంట ఒకటి వుంది

ఒరిస్సా బల్లమీద స్వతంత్ర పార్టీ బొమ్మలు కొన్ని వున్నాయి. తక్కినవన్నీ తరగతుల వారీగా చేరాయి. రాజస్థాన్‌లో బల్ల దులిపి తెల్లబట్టవేశారుగాని, ఏబొమ్మ లెక్కాలో ఇంకా తేలలేదు. గవర్నరు కాంగ్రెసు బొమ్మలు పెట్టమనడంవల్ల-కొంత అలజడి బయలుదేరింది. తక్కిన రాష్ట్రాలలో కాంగ్రెసు బల్లమీద చేరతోంది మెల్లగా.

రాజులపేరిటి మోజు బొమ్మలు

మన రాష్ట్రంలో చాలా వింత బొమ్మలు దిగిపోయాయి. రాజుల పేరిటి మోజు బొమ్మ లీసారిలేవు. వాటి స్థానంలో కొన్ని కాకా బొమ్మల్ని చేర్చారు.

ఇప్పటికి-పద్నాలుగుబొమ్మలు బల్ల నలంకరించాయి. వీటిలో ఎనిమిది పెద్దవి-అరుచిన్నవి. ఏడు పాతవి, ఏడు క్రొత్తవి.ఇంకా బల్ల ఖాళీవుంది. ఒక ఆడ బొమ్మ, ఒక ముస్లిం బొమ్మ, బల్లమీదవుండడం ఆచారం. ఈ రెండింటినీ ఇంకా ముఖ్యమంత్రి ఎన్నుకోలేదు. ఇవిగాక మరికొన్ని బొమ్మల్ని చేర్చవచ్చు.

కేంద్రంలో బొమ్మలకొలువు ఇంకా తీర్చలేదు. ఎలాటి బొమ్మలు వస్తాయో... ఎంతమోజు కల్పిస్తాయో గమనించాలి. మొత్తంమీద ఈసారి "పదవులసంక్రాంతి" "పరీక్షల సంక్రాంతి" అయింది.

సంక్రాంతి పురుషుడు ఏవాహనం ఎక్కి వచ్చాడో తెలియడంలేదు.

ఆషామాషీ

పెక్కు రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు దేశంలో గోవధను పూర్తిగా నిషేధించడానికి తర్యాలు గైకొనగలవని తాను ఆశిస్తున్నట్టు పూరీ శంకరాచార్య ఈ నెల ఎనిమిదవ తేదీన కటక్‌లో అన్నారు.

పెక్కు రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు దేశంలో గోవధను పూర్తిగా నిషేధించడానికి తర్యాలు గైకొనగలవని తాను ఆశిస్తున్నట్టు పూరీ శంకరాచార్య ఈ నెల ఎనిమిదవ తేదీన కటక్‌లో అన్నారు.

పెత్తందారు

"మౌనవ్రతం"

"నా కేంద్రస్థానం ఢిల్లీకాదు"

పంజాబ్ కొత్త ముఖ్యమంత్రి ఫలోత్తి

చండీఘర్, మార్చి 9— తన కేంద్ర స్థానం చండీఘర్ మాత్రమేగాని ఢిల్లీకాదని ఫలోత్తి ప్రకటించడం ద్వారా పంజాబ్ కొత్త ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్‌సింగ్ నిన్న పూర్వపు ముఖ్యమంత్రులను పరోక్షంగా ఎత్తి పొడిచారు.

అత్యవసరమైన అధికారపనులుంటేనే తాను ఢిల్లీ వెళ్ళగలనని, తన ప్రభుత్వ కార్యస్థానం మాత్రం చండీఘర్‌లోనే వుండగలదు గాని ఢిల్లీలో కాదని అయిన అన్నారు.

"ధులండి" జీతంతో కూడిన సెలవుగా ప్రకటన

హైదరాబాద్, మార్చి 9 — ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) దుకాణాలు సంస్థల చట్టం క్రింద 26 వ తేదీన "ధులండి" నాడు దుకాణాలు, సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు జీతంతో కూడిన సెలవుదినంగా ప్రకటించబడింది.

చట్టం వర్తించే ప్రాంతంలోని ఉద్యోగులకు మాత్రమే ఆరోజున జీతంతోకూడిన సెలవు ఇవ్వబడుతుంది.

"ఇక్రీడ్" పండుగ జరిపేదినమగు 22 వ తేదీ కూడా పై చట్టం ప్రకారం జీతంతో కూడిన సెలవుగా ప్రకటించబడింది.

కేంద్రంలో పోటీ నివారణ కృషిలో స్వల్పంగా అభివృద్ధి

మురార్జిదేశాయికోసం ఉపప్రధాని పదవిని సృష్టించాలని కొందరి ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 8—

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ తమ నివాస గృహంలో నేడు జరిపిన ఉన్నతస్థాయి సంప్రతింపులవల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశాలు పెరిగాయని తెలుస్తున్నది

శ్రీమతి ఇందిరా గాంధి మంత్రివర్గంలో శ్రీ మురార్జీ దేశాయ్‌కై ఉపప్రధాని పదవిని సృష్టించి ప్రత్యేక సానాన్ని ఇవ్వాలని కాంగ్రెసు అధిష్టానవర్గంలోని కొందరు సూచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ తమ నివాసంలో విడివిడిగా కలిసి మాట్లాడారు. కాని వీరి సంప్రతింపుల వలితం ఏవిధంగా రూపొందుతున్నదో ఇంకా స్పష్టంకాలేదు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నికలు ఏకగ్రీవంగా జరిపించడానికి తాను తీసుకున్న కృషిలో కొంత అభివృద్ధిని సాధించాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడు పత్రికలవారికి తెలిపారు. ఈ ఎన్నికను ఏకగ్రీవంగా జరిపించగలనన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు. అవసరమైతే ప్రధాని శ్రీమతి గాంధి, శ్రీ మురార్జీ దేశాయ్ సమష్టి సమావేశాన్ని తాను ఏర్పరుస్తానని అన్నారు.

శ్రీ మురార్జీ దేశాయ్ పార్టీనాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగవలసిందేనని అయితే ఇందుకు తగిన ప్రాతిపదికను రూపొందించాలని కోరుతున్నట్టు తెలుస్తున్నది.

ప్రధాని శ్రీమతి గాంధిని పార్టీ నాయకురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని, ఆమె పేర్కొనే మంత్రి వర్గంలో శ్రీ మురార్జికి ప్రత్యేక స్థానాన్ని ఇవ్వాలని ఒక రాజీ ప్రతిపాదనను రూపొందిస్తున్నట్టు అభిజ్ఞ వర్గాలు సూచిస్తున్నాయి.

కాంగ్రెస్ హైకమాండ్‌లోని కొందరు వక్కలు పూర్వం సర్దార్ వల్లభ్ భాయి పటేల్‌కు ఇచ్చినట్టు ఉప ముఖ్యమంత్రి పదవిని సృష్టించాలని సూచించారట. లోక సభలో పార్టీ నాయకత్వం కూడా మురార్జీ దేశాయ్‌కి ఇవ్వాలనే ప్రతిపాదనకూడా కలదు.

కేంద్ర నాయకత్వం ఎన్నికలలో ఐక్యతా పూర్వక కృషి దృష్ట్యా రేపు జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అత్యంత ప్రాధాన్యం కలదు.

కాంగ్రెస్ కార్యవర్గం ప్రధానంగా జనరల్ ఎన్నికలలో పార్టీకి సంభవించిన నష్టాల గురించి చర్చించిన ప్రతిపక్ష స్థానంలో కాంగ్రెస్ కూర్చునే రాష్ట్రాలలో అది నిర్వర్తించవలసిన పాత్ర కూడా పరిశీలించబడుతుంది. కేంద్రంలో పార్టీ నాయకత్వం సమస్యకు కూడా ఏ సభ్యుడైనా చర్చకు తేవచ్చు.

ఒక ప్రశ్నకు శ్రీ కామరాజ్ సమాధానమిస్తూ ప్రధానితోను, శ్రీ మురార్జీతోను తాను జరిపిన సంప్రతింపులు సంతృప్తికరంగా నాయకత్వం సమస్యా పరిష్కారానికి తోడ్పడ కారిగా ఉన్నాయని తెలిపారు.

నాయకుని ఏకగ్రీవ ఎన్నిక విషయమై తాము కొంత అభివృద్ధిని సాధించామని శ్రీ కామరాజ్ అనగా ఏవిధమైన అభివృద్ధి పత్రికల పాఠకులు తెలుసుకొనదలుస్తారని ఒక విలేకరి అడిగగా ఆ ప్రగతిని గురించి ఊహించుకొనే విషయం పాఠకులకే వదలి వేస్తామని అన్నారు.

ప్రశ్న: మీరు తిరిగి శ్రీమతి గాంధిని, మురార్జీని కలుసుకుంటారా?

జవాబు: అవసరమైతే ఇద్దరిని కలుసుకుంటాను కాని ఇంకా ఏమీ నిర్ణయం చేయలేదు.

ప్రశ్న: మీ కృషినిగురించి కాంగ్రెస్ కార్యవర్గానికి నివేదిస్తారా?

జవాబు: రేపటి వరకు వేచిచూడండి.

నేడు శ్రీ కామరాజ్‌ను శ్రీయుతులు జి. ఎల్. నందా, జగ్‌జీవన్‌రామ్, సంజీవరెడ్డి, బిజూ పటాయక్ ఖండూభాయి దేశాయ్ బీహార్ కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ నాయకుడు మహేశ్ ప్రసాద్ సిన్హా పుదుచ్చేరి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు ఆర్. వెంకట్రామన్, రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా కలిశారు. మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేటి ఉదయం మురార్జీని కలిశారు.

రేపటి కార్యవర్గ సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీల నాయకులు హాజరవుతారు.

శ్రీ మురార్జీ వైఖరి నేడో రేపో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 8— పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సమస్యపై రేపు కాని, ఎల్లుండికాని తమ వైఖరిని తెలియజేస్తామని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు పత్రికల వారికి తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌తో కలసి సంప్రతించిన పిదప విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా ఆయన తెలిపారు.

కాంగ్రెసు అధ్యక్షునితో తాము జరిపిన సంప్రతింపుల సరళిని తెలుపడానికి శ్రీ దేశాయ్ అంగీకరించలేదు. శ్రీ కామరాజ్‌తో తమ సంప్రతింపులు సౌమ్యంగానే జరిగాయని ఆయన ధోరణి బాగానే ఉన్నదని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేట్టు కృషి జరుగవలసిందే కాని ఆ ఏకగ్రీవపు ఎన్నికకై తగు ప్రాతిపదికను రూపొందించాలని, దాని విషయమై అంగీకారం కుదరాలని ఒక విలేకరి అనగా ఆ అభిప్రాయంతో దేశాయి ఏకీభవించారు.

రేపు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఈ అంశం పరిశీలింపబడి ఏదైనా నిర్ణయం తీసుకొనదగుతుందని తాను తలంచడంలేదని దేశాయ్ అన్నారు. కాంగ్రెసు కార్యవర్గం ఏకగ్రీవంగా తీసుకునే నిర్ణయానికి మీరు కట్టుబడతారా? అన్న ప్రశ్నకు అవునని తానుకూడావర్కింగ్ కమిటీ సభ్యుడనే ననిశ్రీ మురార్జీ అన్నారు.

తాను ఎప్పుడు కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయాన్ని వ్యతిరేకించలేదని ఒకవేళ అట్టి నిర్ణయంతో తాను ఏకీభవించ గలుగకపోతే తన పరిస్థితిని క్షుణ్ణంగా వివరించి చెప్పే వాడినని ఆయన అన్నారు.

రాష్ట్రపతితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 8— నేటి సాయంత్రం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సందర్శించారు.

తర్వాత ప్రధాని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను కలిసి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నిక సందర్భంగా మాట్లాడారు. ప్రధానికంటె ముందు శ్రీ కామరాజ్‌ను మురార్జీ దేశాయ్ కలుసుకున్నారు.

ఇరాక్ సందర్శనకు శ్రీ చాగ్లా ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 8— ఇరాక్‌ను సందర్శించవలసిందిగా ఇరాక్ విదేశాంగ మంత్రి డాక్టర్ అల్ వదాచీ ఇచ్చిన ఆహ్వానానికి విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చాగ్లా అంగీకరించారు.

ఇరాక్ విదేశాంగ మంత్రి డాక్టర్ వదాచీ ఇటీవల న్యూఢిల్లీ వచ్చినప్పుడు ఈ ఆహ్వానాన్ని శ్రీ చాగ్లాకు అందజేశారు.

ఒరిస్సా మంత్రివర్గం ప్రమాణస్వీకారం

భువనేశ్వర్, మార్చి 8— స్వతంత్ర-జనసంఘం మిశ్రమ మంత్రి వర్గం నేడు ఒరిస్సాలో అధికారంలోకి వచ్చింది. నేటి మధ్యాహ్నం రాజ భవన్‌లో గవర్నర్ డాక్టర్ ఎ ఎన్ థోస్లా ముఖ్యమంత్రి శ్రీ ఆర్ ఎన్ సింగ్‌దేవ్ ఆయన మంత్రిమండలి సభ్యులు పధ్నాలుగురితో ప్రమాణస్వీకారం చేయించారు.

రాజభవన్ లాన్స్‌లో ప్రత్యేకంగా వేసిన పామియానా క్రింద ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. మొదట ముఖ్యమంత్రి అతర్వాత ఉప ముఖ్యమంత్రి తర్వాత ఇతర మంత్రులతో గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు.

కామరాజ్‌తో సుఖాడియా సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 8— రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను కలసి రాష్ట్ర రాజకీయ పరిస్థితిని వివరించారు. జైపూర్‌లో నిన్నటి సంఘటనల దరిమిలా శాంతి భద్రతల పరిస్థితి గురించి ఆదుగగా పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నదన్నారు. శ్రీ సుఖాడియా రేపు తిరిగి కామరాజ్‌ను కలుస్తారు.

విమాన ప్రమాదంలో 14 మంది మృతి

కరాచి సమీపంలో సంఘటన

కరాచీ, మార్చి 8— నాల్గు ఇంజన్ల ఒక విమానం నేడు లారీలు, రిక్షాలు కల ప్రదేశంలో కూలిపడంతో పద్నాలుగు మంది చనిపోయారు.

కరాచీకి ఎనిమిది మైళ్ళ దూరంలో డ్రిగ్ రోడ్ రైల్వే స్టేషన్‌వద్ద ఈ విమాన ప్రమాదం జరిగింది.

శ్రీ సుఖాడియా బాకులా

జమ్మూ, మార్చి 8 — జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వంలో లడక్ వ్యవహారాల మంత్రి శ్రీ కుషక్ బాకులా తమ పదవికి రాజీనామా ఇచ్చారు. అయన లోకసభకు పోటీలేకుండా ఎన్నుకోబడినారు.

ప్రజాస్వామ్యం సుస్థిరతను నిరూపించినజనరల్ ఎన్నికలు

ఓటర్లు విజ్ఞతతో తమ హక్కును వినియోగించుకున్నారని ఫక్రుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 8—

దేశంలో ప్రజాస్వామ్యం సుస్థిరతకు నాలుగవ జనరల్ ఎన్నికలు మరింత దోహదం చేశాయని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు పేర్కొన్నారు

సాధారణ ఓటరు కూడా తన ఓటు హక్కును మంచి తెలివితేటలతోను, ఒక ప్రయోజనం నిమిత్తం స్వేచ్ఛగా వినియోగించుకున్నాడని ఆయన అన్నారు.

స్త్రీలలో విద్యాభివృద్ధికి దోహదం చేసే జాతీయ మండలి తొమ్మిదవ వార్షికోత్సవానికి ఆయన నేడు ప్రారంభోత్సవం చేశారు. మహిళలు కూడా పురుషులతోపాటు నిర్దిష్టమైన నిర్ణయంలో తను ఓటు హక్కును వినియోగించారని శ్రీ ఫక్రుద్దీన్ పేర్కొన్నారు.

ప్రధానిగా మన దేశానికి ఒక మహిళ ఎన్నిక కావడం కేవలం యాదృచ్ఛికంగా జరిగినది కాదని. ఆయన అన్నారు. కేవలం విద్యా రంగంలో కాకుండా రాజకీయ జీవితంలో కూడా మనం స్త్రీ, పురుషుల మధ్య సమానతను నిశ్చయించడమే ఇందుకు కారణమని అన్నారు.

ప్రైమరీ స్కూళ్ళలో విద్య అభ్యసించే వయంలో బాలురు, బాలికలకు విద్య వ్యత్యాసం తొలగిపోయినదని. అదేవిధంగా సాంఘిక, రాజకీయ రంగాలలో స్త్రీ, పురుషులమధ్య గల వ్యత్యాసం తొలగిపోగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రాష్ట్రశాసనసభలలోను, పార్లమెంటులోను మహిళా ప్రతినిధుల సంఖ్యవిషయమై ప్రస్తావించి వాటికి ఎన్నికైన మహిళల సంఖ్య 1962 ఎన్నికల కంటె ఇప్పుడు తగ్గినదని అన్నారు ముమ్మందు జరిగే ఎన్నికలలో మహిళలు ఎక్కువగా అసెంబ్లీలకు పార్లమెంటుకు ఎన్నికకాగలరన్న విశ్వాసాన్ని శ్రీ ఫక్రుద్దీన్ వ్యక్తం చేశారు.

స్త్రీ విద్యకు మన దేశంలో ప్రత్యేక ప్రాముఖ్యం కలదని, ప్రజాస్వామ్య వ్యవస్థ విషయంలోను సమాన విద్యావకాశాల విషయంలోను ప్రజల ప్రగాఢ విశ్వాసం కలిగి వుండడమే ఇందుకు కారణమని అన్నారు.

మహిళా విద్యాభివృద్ధికి ఈ జాతీయ మండలి గణనీయమైన కృషి జరపగలదన్న ఆశాభావాన్ని శ్రీ ఫక్రుద్దీన్ వెలిబుచ్చారు.

కొత్తదనంరాని సెక్రటేరియెట్

హైదరాబాద్, మార్చి 8 —కొత్త మంత్రివర్గం అధికారంలోకి వచ్చి మూడురోజులైనప్పటికి సచివాలయంలో కొత్తదనం యేమీ కనిపించకపోవడం అలా ఉంచ, మంత్రుల దర్శనానికి వచ్చేవారు ఇబ్బందిపడవలసి వస్తున్నది.

తమకు కేటాయించిన గదులలో ఆయా శాఖల కొత్తమంత్రులు నిన్నటి నుంచే పని ప్రారంభించారు. కాని ఆ గదులముందు వ్రేలాడే పాత మంత్రుల పేర్లుగల బోర్డులు కాని, శాఖల పేర్లు కాని ఇంకా మార్చబడలేదు.

ఆంధ్ర మంత్రుల పొదుపు

పాత లెటర్ హెడ్‌ల వినియోగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8—పొదుపు చేయడంలో కొత్త మంత్రులు ఆదర్శాన్ని నెలకొల్పుతున్నారు. పొదుపు కార్యక్రమంలో భాగంగా కొందరు మంత్రులు పాత లెటర్ హెడ్స్‌ను వాడుకున్నారు.

అయితే ప్రస్తుతం వేరే శాఖలు ఇవ్వబడిన మంత్రులు మాత్రం తమపాతలెటర్ హెడ్స్‌పై కొత్త పోర్టుఫోలియోలను అచ్చు వేయించి వాడుతున్నారు

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి స్థానే రెవిన్యూ మంత్రిగా నియమితులైన శ్రీ వి. టి. రాజు లెటర్‌హెడ్‌పై పాత మంత్రి పేరుపై తన పేరు అచ్చువేయించి వాటిని వినియోగిస్తున్నారు.

ధర్మపురిలో సత్రం నిర్మాణానికి రు. 2.5 లక్షలు

తిరుపతి దేవస్థానం మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 8—

కరీంనగర్ జిల్లాలో ప్రముఖ యాత్రాస్థలమైన ధర్మపురిలో సత్రం నిర్మాణానికి రెండున్నర లక్షల రూపాయల గ్రాంటును తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం మంజూరుచేసింది.

ఈ సత్రంలో 20 గదులు వివాహ శుభ కార్యాలకు మరొక పెద్ద హాలును నిర్మించడం జరుగుతుంది.

ధర్మపురిలో శ్రీ వేంకటేశ్వరుని దేవాలయం పునరుద్ధరణ కార్యక్రమం పూర్తి అయినదని, ప్రతిష్ఠోత్సవం 25వ తేదీన జరుగుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ తెలియచేశారు.

ఈ దేవాలయం పునరుద్ధరణకు ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షులుగాను, దేవాదాయ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, దేవాదాయ కమిషనర్ శ్రీ నారాయణ శెట్టి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సభ్యులుగాను ఒక కమిటీని కొన్ని రోజులక్రిం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన విషయం పాఠకులకు విదితమే.

ఇ.వి. పద్మనాభన్‌కు విధించిన శిక్షలు

ఖాయపరుస్తూ రాష్ట్ర హైకోర్టు తీర్పు

హైదరాబాద్, మార్చి 8—"అంధ్ర ప్రదేశ్ లేక ఆంధ్రా ప్రదేశ్" అన్న కరపత్రం ముద్రాపకుడు, సంపాదకుడు, ప్రచురణ కర్త అయిన శ్రీ ఇ.వి. పద్మనాభన్‌కు, మరొక ఇద్దరు నిందితులకు ఆరవ నగర న్యాయాధికారి విధించిన శిక్షలను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఖాయపర్చింది.

రక్షణ నిబంధనల కింద ఈ నిందితులకు రు 700, రు 400 జరిమానాలను, కోర్టు లేచేంత వరకు జైలు శిక్షను ఆరవ నగర న్యాయాధికారి విధించారు.

ఈ తీర్పుపై నిందితులు హైకోర్టుకు అపీలు చేసుకున్నారు.

న్యాయాధికారి తీర్పును ఖాయపడుస్తూ నిందితుల అప్పీలును హైకోర్టుతోసివేసింది.

నిందితుల తరపున శ్రీ ప్రేమ్‌కుమార్ నైగర్, ప్రాసిక్యూషన్ తరపున శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం వాదనలు చేశారు.

శ్రీ బి వెంకటరమణ

హైదరాబాద్ మార్చి 8— గుంటూరు కార్మిక న్యాయస్థానం ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా శ్రీ బి. వెంకటరమణ నియమించబడినారు.

సికిందరాబాద్‌లో త్వరలో సూపర్ బజారు

హైదరాబాద్, మార్చి 8 — మరొక రెండు నెలలలో సికిందరాబాద్‌లో సూపర్ బజారు ప్రారంభం కావచ్చునని నేడిక్కడి అధికారికంగా తెలిసింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ఒకేఒక సూపర్ బజారు "కల్పలత" జంటనగరాలలో ప్రజల అవసరాలు తీర్చగలదు లేదని. మరొక సూపర్ బజారును సికిందరాబాద్‌లో ఏర్పరచాలని చాలా రోజులుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను అంగీకరించినదని. తగు ఏర్పాట్లుచేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరినదని తెలుస్తున్నది.

తగు భవనం దొరకనందున ఈ శాఖ పట్టణంలోను సూపర్ బజారు ఏర్పాటు ఆలస్యమైందని కూడా తెలుస్తున్నది.

"రిట్రెంచ్‌మెంట్ అమలు చేయవద్దు"

విద్యుచ్ఛక్తి బోర్డుకు ప్రభుత్వ ఎలెక్ట్రికల్ ఇంజినీర్‌ల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 8— ప్రభుత్వ ఎలెక్ట్రికల్ ఇంజినీర్‌ల సంఘం నిన్న ఇక్కడ సమావేశమై, విద్యుత్ బోర్డు పెద్దఎత్తున చేయతలపెట్టిన రిట్రెంచ్‌మెంట్‌ను వెంటనే ఆపుచేయాలని కోరుతూ ఒక తీర్మానం చేసింది.

పై కోర్కెను సంఘంవారి తదితర కోర్కెలను మంజూరు చేయకపోతే, తన సభ్యుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఇతర చర్యలను గైకొనవలసి వుంటుందని ఈ తీర్మానం హెచ్చరించింది.

అన్ని స్థాయిలలోను నిరుద్యోగిని తగ్గించడం, ఇంజినీర్లను తక్కువ హోదాలకు నెట్టివేయడం విద్యుచ్ఛక్తిబోర్డు చేయబూనడం చాలావిచారకరమని ఈతీర్మానం పేర్కొన్నది.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ మార్చి ఆరవ తేదీన గుజరాత్ పెట్రోల్ కుదిరకరాగారాన్ని సందర్శించినట్ల బరోడా వార్త

"ఉపన్యాసాలవల్ల సమస్యలు పరిష్కారం కావు"

కార్యదీక్షితో కృషిచేయాలని శ్రీ ముట్టా సుదర్శనం విపరణ

గుంటూరు మార్చి 8 — నరసరావుపేట (పార్లమెంటు) గుంటూరు 12 తాడికొండ (అసెంబ్లీ) నియోజకవర్గాల నుంచి ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ ముట్టా సుదర్శనం, శ్రీ శివశంకరులు అంకమ్మ, శ్రీ బి బోలు హనుమయ్య, శ్రీ జి వి. రత్తయ్యలకు నేడిక్కడ నాయకులు ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థవారు దానికి అనుబంధంగావున్న 18 వ్యాపార సంస్థల వారు సన్మానం చేశారు.

వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ కె. వి. రత్నం సభికులకు స్వాగతం చెప్పారు.

వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ ముద్ది రంగనాథయ్య సన్మానితులను పరిచయం గావించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు తమ అధ్యక్షోపన్యాసంలో, గెలుపొందిన అభ్యర్థుల ప్రతిభ విశేషాలను గురించి వివరించారు. కాంగ్రెసుకు అఖండ విజయం చేకూర్చిన కార్యకర్తలను, ఓటర్లను ఆయన అభినందించారు

పురప్రముఖులు, మాజీ శాసనసభ్యులు శ్రీ తెల్లకుల శాలయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కృషిని కేంద్రీకరించాలని, ముఖ్యంగా చిన్న వర్తకుల సాధక బాధకాలను గుర్తించాలని అన్నారు

విజయవాడ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక కార్యకలాపాలకు ప్రోత్సాహాన్నిచ్చేవి సభ్యులు దోహదం చేయాలని కోరారు.

హిందూ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. ఎస్. ఆర్. దంజాన్ ఎన్నికలలో విజయం సాధించిన అభ్యర్థులను అభినందించారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ ముద్ది సుదర్శనం కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉపన్యాసాల ద్వారా సమస్యలు పరిష్కారంకావని. కార్యదీక్షితో కృషిచేయాలని, అందుకు సంస్థల సహకారం అందజేయాలనని హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి అందోళనకరంగా వున్నదని, ఓవర్ డ్రాఫ్టులో పరిపాలన సాగుతున్నదని, పరిశీలనలో కాకుండా వ్యవసాయం కూడా అభివృద్ధి చెంది ఉత్పత్తి పెరగాలని అన్నారు

చిన్న గ్రామాలలో దైన్యంగా వున్న స్థితిగతులను చక్కదిద్దడానికి శాసన సభ్యులు కృషి చేయాలని, విజయవాడవెళ్ళే మార్గంలో గుంటూరులోను, మంగళగిరిలోను రైల్వే ఓవరు బ్రిడ్జుల నిర్మాణాల విషయంలో కేంద్రానికి సంబంధించినంత వరకు తాను బాధ్యత స్వీకరించి పని పూర్తి చేయగలనని అన్నారు.

దేశాభివృద్ధికి పన్నులు అవసరమని, అయితే అవి సద్వినియోగం కావాలని శ్రీ సుదర్శనం పేర్కొన్నారు.

శ్రీయుతులు చేదోలు హనుమయ్య, శనక్కాయల అంకమ్మ, జి. వి. రత్తయ్య ప్రభృతులు ఉపన్యసించిన కృతజ్ఞతలు తెలిపారు.

ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు శ్రీ వేమూరి గురుస్వామి వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర సమాచార మంత్రితో జర్నలిస్టుల సమావేశం

హైదరాబాద్, మార్చి 8—రాష్ట్ర సమాచార కార్మిక శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇటీవలి నాసిక జర్నలిస్టుల ఆహ్వానించారు.

సమాచార, పౌర సంబంధాలశాఖ నిర్వహణను అభివృద్ధి పరిచేందుకు జర్నలిస్టుల నుంచి ఆయన సూచనలు కోరారు.

ఎనిమిదేళ్ల సంవత్సరాల క్రితం ఈ శాఖను అభివృద్ధి చేయడానికై నారి కమిటీ సమర్పించిన రిపోర్టును ఇంత వరకు అమలు పరచడం జరుగలేదని కొందరు తెలుపగా ఆ నివేదికను తొలగించి తాను పరిశీలించి తగు చర్య తీసుకుంటానని మంత్రి తెలిపారు.

ఉర్దూ గుల ప్రభుత్వ ఉర్దూ పత్రికాన్ని గుజరాతీలోని ధావనగరం నుంచి విస్తరించేసిన పరిణామంగా ఎదిమిదేండ్ల క్రితం కార్మికులకు ప్రయోజనాలు చేకూరనున్నట్ల న్యూఢిల్లీ వార్త.

హైదరాబాదులో ఎలక్ట్రికల్ సిగ్నలింగ్ ఫ్యాక్టరీ నిర్మాణం

త్వరలో ప్రారంభం కాగలదని చీఫ్ ఇంజినీర్ శ్రీ శ్రీనివాసన్ వెల్లడి

రాజమండ్రి, మార్చి 8—

హైదరాబాద్‌లో ఎలెక్ట్రికల్ సిగ్నలింగ్ ఫాక్టరీని నెలకొల్పే ప్రతిపాదనకు ఆమోదం లభించినదని, ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం త్వరలోనే ప్రారంభిస్తారని చీఫ్ సిగ్నల్, టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ శ్రీ శ్రీనివాసన్ వెల్లడించారు

శ్రీ శ్రీనివాసన్ మొన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, సిగ్నలింగ్‌లోమిక్కిలి అధునాతనమైన పుష్‌బటన్ సిగ్నలింగ్ రెండు సంవత్సరాలలో సికిందరాబాదు, విజయవాడ రైల్వే స్టేషన్లలో ప్రవేశపెట్టబడుతుందని తెలియజేశారు.

బాటర్ సిగ్నల్స్‌వద్ద ఎక్కువకాలం రైళ్ళు నిరీక్షించకుండా నివారించే నిమిత్తం ఈ కొత్త సిగ్నలింగ్ పద్ధతి తోడ్పడుతుంది.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ ఇంజినీర్ శ్రీ వి. ఎ. సి. రావు మాట్లాడుతూ, గత అక్టోబరు నెలలో జరిగిన ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమంలో సౌత్ సెంట్రల్ రైల్వేలో అయిదు లక్షల రూపాయల విలువ మేరకు సిగ్నలింగ్, టెలీ కమ్యూనికేషన్ గేర్స్, ధ్వంసం చేయబడ్డాయని చెప్పారు.

సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ సౌకర్యాలను ఆ సమయంలో పునరుద్ధరించడానికి అయిదు వందల మంది ఉద్యోగులు 12 రోజుల పాటు నిర్విరామంగా పని చేశారని అన్నారు.

హైదరాబాద్‌లో 70 తులాల విదేశీ బంగారం పట్టివేత

హైదరాబాద్, మార్చి 8— విదేశీ గుర్తులు గల ఏడు బంగారం కడ్డీలను నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఒక వ్యక్తి నుంచి సెంట్రల్ ఎక్సైజు అధికారులు నిన్న రాత్రి స్వాధీనం చేసుకొన్నారు. ఈ బంగారం కడ్డీల బరువు 70 తులాలకు పైగా వుంటుందని ఎక్సైజు అధికారులు చెప్పారు.

బంగారం కడ్డీలను తీసుకొనివెడుతున్న ఆ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు

పట్టుబడిన బంగారం విలువ 13 వేల రూపాయలు వుండగలదని తెలుస్తున్నది. సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ జి ఎస్. తులసిదాసు, మరి ఇద్దరు ఇన్‌స్పెక్టర్ల సాయంతో ఈ దాడిని నిర్వహించడం జరిగింది.

నిజాం మృతికి హైదరాబాద్ కార్పొరేషన్‌సంతాపం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8—నగర మునిసిపల్ కార్పొరేషన్ నేడు సమావేశమై నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ మృతికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ తీర్మానించింది.

మునిసిపల్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ వి. ఎం. రాజు ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో ప్రజలకు నిజాం సవాబు చేసిన సేవలను ప్రశంసించారు.

శ్రీయుతులు మహమ్మద్ ఖమరుద్దీన్ (పక్షపాత), ఇ. వి. పద్మనాభన్ (ఇండిపెండెంటు), నరసింహాచార్యులు (కాంగ్రెసు), సాంబమూర్తి (ఎస్. ఎస్. పి.) ప్రభృతులు కూడా ప్రసంగించారు.

ఉస్మానియా యూనివర్సిటీ, ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రి, సెంట్రల్ రైల్వే కీలను నెలకొల్పి ప్రజలకు ఇతోధిక సౌకర్యాలను సమకూర్చిన నిజాం సేవలను వాడుకొనియాడారు

ప్రముఖ సహకారోద్యమ నాయకుడు శ్రీ మాధవరావు అన్వారీ మృతికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ కూడా ఒక తీర్మానాన్ని ఆమోదించిన తరువాత సమావేశం వాయిదా పడింది.

అంతకు ముందుగా సమావేశ ప్రారంభంలో ఎస్. ఎస్. పి. కార్పొరేటర్ శ్రీ సాంబమూర్తి ప్రసంగిస్తూ, నికిందరాబాదులో నీటి సరఫరాకు ఏర్పడిన క్లిష్ట స్థితిని గురించి సభాధ్యక్షుని దృష్టికి తెచ్చారు.

లేతమనసులు రజతోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8 — "లేతమనసులు" చిత్రం రజతోత్సవాలు నేడు ఇక్కడి సారథీ స్టూడియోలో నిర్వహింపబడినాయి.

సహకారమంత్రి శ్రీ కె విజయభాస్కర రెడ్డి ప్రసంగిస్తూ, "లేతమనసులు" చిత్రాన్ని అతి ప్రతిభావంతంగా నిర్మించిన నిర్మాతలను, దైరెక్టర్లను, కళాకారులను అభినందించారు.

"లేతమనసులు" చిత్ర నిర్మాతలు నిర్వహించిన ప్రేక్షక పోటీలో గెలుపొందిన వారికి మైనరీ ఇరిగేషన్ మంత్రి శ్రీ కీలం సిద్దారెడ్డి బహుమతులను పంచిపెట్టారు.

ఐదేవేల రూపాయల విలువగల బహుమతులు పంపబడినాయి.

పోటీలకు మొత్తం 50 వేల ఎంట్రీలు వచ్చాయి.

"లేతమనసులు" చిత్రాన్ని రాష్ట్రంలో విడుదల చేసిన నవయుగ ఫిలిమ్స్ సంస్థ తొలుత నిర్మాతలకు, కళాకారులకు, దైరెక్టర్లకు, సహకార మంత్రి శ్రీ కె. విజయ భాస్కర రెడ్డికి స్వాగతపత్రాన్ని సమర్పించింది.

శ్రీ సారథి స్టూడియోస్‌కు చెందిన శ్రీ వి. డి. ప్రసాదరావు అహూతులకు స్వాగతం చెప్పారు. నవయుగ ఫిలిమ్స్‌క



ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారానంతరం గవర్నర్ భానుప్రకాశ్‌తో తీయించుకున్న ఫొటో



మద్రాసు మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారానంతరం గవర్నర్ ఉజ్జల్‌సింగ్‌తో తీయించుకున్న ఫొటో

"వియత్నాం శాంతి చర్చలకు అమెరికా ఇప్పటికీ సిద్ధమే"

జాన్సన్ ప్రభుత్వం వైఖరి మారినదన్న ప్లెసింగర్ ప్రకటనపై గోల్డుబర్గ్ స్పష్టీకరణ

వాషింగ్టన్, మార్చి 9 —

వియత్నాంలో శాంతిసాధనకు చర్చలు జరపడానికి జాన్సన్ ప్రభుత్వం సిద్ధంగానే వున్నదని వైట్‌హౌస్ ప్రతినిధి నిన్న ఇక్కడ స్పష్టంచేశారు

వైట్‌హౌస్‌లో మాజీ సలహాదారు ఆర్థర్ ప్లెసింగర్ మొన్న ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఈ తరుణంలో శాంతి చర్చలకు అమెరికా సిద్ధంగాలేదని ప్రకటించిన దానిపై వ్యాఖ్యానిస్తు వైట్‌హౌస్ ప్రతినిధి పైప్రకటన చేశారు.

ప్లెసింగర్ నిన్న పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ సంప్రతింపులకు అమెరికా సుముఖంగా లేదని. అందువల్లనే ఏడాది కితం విధించిన షరతులకంటె అమెరికా కఠిన షరతులు విధిస్తున్నదని చెప్పారు.

ఆగ్నేయాసియా దేశాలలో ఇటీవల పర్యటించిన సమితిలోని అమెరికా ప్రతినిధి అర్థర్ గోల్డుబర్గ్ ప్రెసిడెంట్ జాన్సన్‌ను కలుసుకొని తన పర్యటన విశేషాలను వివరించారు. ఆ తర్వాత ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ, ప్లెసింగర్ ఆరోపణలలో నిజంలేదని అన్నారు. వియత్నాం శాంతిసాధనకు సన్నిహితంగా వర్చలకు అమెరికా సిద్ధంగా వున్నదని గోల్డుబర్గ్ స్పష్టీకరించారు.

"వియత్నాంలో అమెరికా ఓటమి అనివార్యం"

అట్లాంటా, మార్చి 9 వియత్నాం పోరాటంలో అమెరికా ఎన్ని పద్ధతులను ప్రయోగించినా అమెరికా ఓటమి అనివార్యమని అల్జీరియా ప్రధాని బౌమేదియన్ నిన్న ఇక్కడి చెప్పారు.

వియత్నాంపట్ల అమెరికా విధానాన్ని నిశితంగా విమర్శిస్తూ వియత్నాంలో గెరిల్లాలను జయించడం ఎవరికి సాధ్యపడదన్న విషయాన్ని వాషింగన్ గుర్తించగలదని ఆయన పేర్కొన్నారు.

అమెరికా సైనిక శిబిరంపై గెరిల్లాల దాడి : 10 మంది మృతి

సైగాన్, మార్చి 9 — యుద్ధం కొనసాగుతోంతంలోని అమెరికా సైనిక శిబిరంపై వియత్నాంగ్ గెరిల్లాలు నేడు పెద్ద ఎత్తున దాడి చేశారు. ఈ దాడిలో పది మంది అమెరికన్‌లు మరణించగా 25 మంది గాయపడినట్లు అమెరికా సైనిక ప్రతినిధి నేడు చెప్పారు.

అమెరికా సైనిక శిబిరంపై గెరిల్లాలు చేసి బాంబులు విసిరారు.

ఈ సందర్భంలో ముగ్గురు అమెరికన్ సైనికుల జాడ తెలియడంలేదని కూడా అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు. ఈ పోరాటం 32 నిమిషాలపాటు జరిగినదని. వియత్నాంగ్ గెరిల్లాలు ఎంతమందిమరణించినది తెలియరాలేదని కూడా ఆయన చెప్పారు.

64 మంది వియత్నాం పౌరుల దుర్మరణం

వియత్నాంగ్ గెరిల్లాల దౌర్జన్య చర్యల ఫలితంగా గత వారంలో మొత్తం 64 మంది వియత్నాం పౌరులు మరణించినట్లు దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి చెప్పారు.

ఈ దౌర్జన్యచర్యలవల్ల 206 మందిగాయపడినారని 57 మంది జాడ తెలియలేదని కూడా ఆయన వివరించారు.

వియత్నాం ప్రజలకు రష్యా శత్రువట : చైనా ఆరోపణ

హాంకాంగ్, మార్చి 9— సోవియెట్ ప్రభుత్వం వియత్నాం ప్రజలకు ప్రబల శత్రువని పీకింగ్ ఒక ప్రకటనలో నిశితంగా విమర్శించింది.

12 చైనా సంస్థలు విడుదలచేసిన ఈ ప్రకటనలో శాంతిసంభాషణలు అనేకం జరిపినా సోవియెట్ నాయకులు అమెరికాతో సహకరించారని ఆరోపించారు.

సికసీర్, మార్చి 9— జైపూర్ కాల్పులకు నిరసనగా నిన్న ఇక్కడ హర్తాళ్ జరిగినది. కొన్ని పాఠశాలల విద్యార్థులు తరగతులకు గైర్ హాజరయ్యారు.

రాజస్థాన్ గవర్నర్, ముఖ్యమంత్రి గడ్డి బొమ్మలను ఊరేగించి, కలెక్టర్ కార్యాలయం ముందు తగులబెట్టారు. ఈ సందర్భంలో నల్లజెండాల ప్రదర్శన కూడా జరిగినది.

అణ్వస్త్ర వాహక సాధనాల అభివృద్ధి

త్వరలో చైనాను జపాన్ అధిగమించగలదట

హేగ్, మార్చి 9 — అణ్వస్త్ర వాహక సాధనాల అభివృద్ధి విషయంలో త్వరలో చైనాను జపాన్ అధిగమించగలదని యుద్ధ విషయాల అంతర్జాతీయ పరిశీలనా సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైనది.

చైనా అణ్వస్త్రాలను సమకూర్చుకొంటున్న ఈ తరుణంలో అణ్వస్త్రాల ఉత్పత్తిని ప్రారంభించాలా? వద్దా అన్న విషయమై జపాన్ చర్చలు ప్రారంభించినట్లు ఆ సర్వేలో వెల్లడైనది.

అణ్వస్త్రాలను తయారుచేసే శక్తి, స్థోమతలు జపాన్‌కు కలవని. అంతేగాకుండా అణ్వస్త్ర వాహకసాధనాల విషయంలో కూడా చైనాకంటె జపాన్ ఘోరంగా మించగలదని ఆ సర్వేలో స్పష్టమైంది.

బస్సు చార్జీల తగ్గింపు : మద్రాసు ప్రభుత్వం యోచన

మద్రాసు, మార్చి 9—మద్రాసురాష్ట్రంలో ప్రభుత్వ రవాణా శాఖ ఎక్స్‌ప్రెస్ బస్సులలో దూరప్రయాణం చేసేవారి నుంచి వసూలుచేస్తున్న రేట్లను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

మంత్రి శ్రీ కరుణానిధి నేడు పత్రికల వారితో మాట్లాడుతూ ఈవిషయం తెలిపారు

వండీషర్, మార్చి 9—పంజాబ్ కొత్త మంత్రుల వేతనాలు తగ్గించుకొనడం జరగదని ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నిన్న తెలిపారు.

వేతనాలు తగ్గించడంకంటె ఇతర ఖర్చులను రద్దుచేసి జీతాలను హెచ్చించడం గురించి అవసరమైతే ఆలోచించగలనని ఆయన పత్రికలవారికి తెలిపారు.

పశ్చిమ బెంగాల్ బడ్జెట్టు అంచనాలు

అసెంబ్లీలో ప్రతిపాదన

కలకత్తా, మార్చి 9— పశ్చిమ బెంగాల్ ప్రభుత్వపు 1967 - 68 బడ్జెట్టు అంచనాలను ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బాసు నేడు అసెంబ్లీలో సమర్పించారు.

ఈ బడ్జెట్టు అంచనాలు 7.65 కోట్ల రూపాయల లోటును సూచిస్తున్నది.

ఓపెనింగ్ బాలెన్సు 1.25కోట్ల రూపాయలను మినహాయిస్తే లోటు 6.40 కోట్ల రూపాయలు కాగలదు.

కొత్తపన్నుల ప్రతిపాదనలేవీ జరగలేదు.

ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ నిర్మాణం

జనసంఘం అధ్యక్షుని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 9— ఉత్తర ప్రదేశ్‌లో ప్రజల తీర్పును తారుమారు చేయడానికి ప్రయత్నించిన పక్షంలో తీవ్ర పరిణామాలు సంభవించగలవని జనసంఘం అధ్యక్షులు శ్రీ బల్‌రాజ్ మధోక్ నిన్న హెచ్చరించారు.

ఈ విషయంలో రాజస్థాన్ నుంచి పాఠం నేర్చుకొనాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

అసెంబ్లీలో కాంగ్రెసు మెజారిటీ సాధనకు ఎన్నికయిన సభ్యులను అనీతికర పద్ధతుల ద్వారా అధికారపక్షంవైపు త్రిప్పుకొనడం జరిగినట్లయితే అట్టి చర్యను ప్రజలు సహించరని ఆయన అన్నారు.

రాజస్థాన్‌కంటె విషమ పరిణామాలు సంభవించగలవని ఆయన అన్నారు.

జైపూర్‌లో ప్రశాంతత

జైపూర్, మార్చి 9— జైపూర్‌లో గత రాత్రి ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఇక్కడ అధికార ప్రకటన జరిగింది.

అయితే కొన్నిచోట్ల కర్ఫ్యూను ఉల్లంఘించడానికి కొందరు యత్నించారని. పోలీసులు వారిని చెదరగొట్టారని ఈప్రకటనలో వున్నది.

రాజస్థాన్‌లో నేడు నిర్ణీత కార్యక్రమం ప్రకారం పరీక్షలు జరుగుతున్నాయి.

పరీక్షలకు హాజరు కావలసివున్న 13 మంది విద్యార్థులను విడిచిపెట్టారు.

రాజమండ్రి ట్రెయినింగ్ స్కూల్ భవనం మార్పు

అధికారుల చర్యను రద్దుచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 9—

రాజమండ్రిలోని ప్రభుత్వ బహుళార్థ సాధక ఉన్నత సెకండరి ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణపొందు 92 మంది ఉపాధ్యాయినుల తరఫున దాఖలుచేసిన రెండు రిట్ పిటిషన్‌లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆమోదించినది.

న్యాయమూర్తి కృష్ణారావు తీర్పునిస్తూ విద్యాశాఖ అధికారుల చర్యలపై తీవ్రమైన విమర్శలు చేశారు. "మున్నెన్నడూ మానవులు నివసించని ధనికోశ్వరంలోని పాతపడి శిథిలావస్థలోవున్న భవనంలోకి ట్రైనింగ్‌స్కూలును మార్చాలనే ఉత్తర్వును రద్దు చేశారు.

ఉపాధ్యాయినుల శిక్షణ పాఠశాలను అట్టి భవనంలో ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన అధికారికి వచ్చిన ఆలోచన వింతగాను విచిత్రంగాను వున్నదని తీర్పులో పేర్కొనడం జరిగినది.

ఆ భవనానికి 600 రూపాయల అద్దె యిస్తామని అధికారులు చెప్పడం అసూహ్యంగా వున్నదని కూడా తీర్పులో వ్యాఖ్యానించారు.

ఆ భవనంలో నివసించడానికి నిరాకరించిన వారిపై విధించిన పెనాల్టి "పూర్తిగా అక్రమమని" తీర్పులో పేర్కొన్నారు. పెనాల్టీలను రద్దుచేయాలని, అపెండెన్స్‌ను పునరుద్ధరించాలని, "యథాతథస్థితి"ని నెలకొల్పాలని హైకోర్టు తీర్పులో ఆదేశించడం జరిగినది.

ఈ ఆదేశాలను వారం రోజులలోపుగా అమలు జరపాలని, అదే సదుపాయాలను రిట్ పిటిషన్ దాఖలు చేయనివారికి కూడా కల్పించాలని తీర్పులో ఆదేశించారు.

ప్రస్తుతం ట్రైనింగ్‌స్కూల్ దానికి అనుబంధంగావున్న బాలికల స్కూలు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల భవనంలో వున్నాయి.

కొత్త రైలు మార్గం వేయడానికి పాత భవనంలో అధికభాగం అవసరమైనందున ప్రభుత్వం కళాశాల భవనానికి ఎదురుగా వున్న క్రీడా స్థలంలో ట్రైనింగ్ స్కూలు హాస్టల్, గర్ల్స్‌స్కూల్‌కు భవనాల నిర్మాణం కొంత కాలం క్రితం ప్రారంభించడం జరిగినది ఈ సంవత్సరం ఏప్రిల్, మే నెలలలో ఈ భవనం నిర్మాణం పూర్తి కావచ్చు.

"ఈ దశలో" స్కూలును శిథిలమైన భవనంలోకి మార్చాలని అధికారులు నిర్ణయించారని న్యాయమూర్తి పేర్కొన్నారు.

కడచిన సంవత్సరం అగస్టులో శిక్షణ పొందు ఉపాధ్యాయినులు రెండురోజులపాటు పాత భవనంలో వున్నారు. అక్కడ నివసించడం అసంభవమని వారు భావించారు. ఆ భవనంలో ఇతర సదుపాయాలు కూడా లేవు.

అందుచేత వారు తిరిగి ధనికోశ్వరం నుంచి రాజమండ్రి వచ్చారు.

కడచిన సంవత్సరం అక్టోబర్ వరకు రాజమండ్రిలోని ఆ భవనం ట్రైనింగ్ స్కూల్‌ను హెడ్‌మిస్ట్రెస్ నిర్వహించడం జరిగినది.

అనంతరం స్థానికంగా వచ్చిన ఆందోళనలు, సమ్మెలతో స్కూలును మూసివేశారు.

ధనికోశ్వరంలోని భవనంలోకి పూర్వవలసినదిగా కడచిన నవంబర్‌లో శిక్షణపొందే ఉపాధ్యాయినులకు అధికారులు నోటీసు జారీచేయడంతో ఈ వ్యవహారంలో కొత్త మార్పు వచ్చినది.

"చదువు అయినా మానివేస్తాముగాని ఆ భవనంలోకి వెళ్ళము"అని శిక్షణ పొందేవారు అన్నారు.

నవంబర్ ఆఖరులోపు ఆ భవనంలోకి మారవచ్చునని అధికారులు రిజిష్టరు నోటీసుల ద్వారా విద్యార్థినులకు తెలిపారు.

విద్యార్థినులపై శిక్షలు విధిస్తూ అధికారులు ఉత్తరులు జారీ చేశారని, స్టయిపండ్ నిలిపివేత, విద్యార్థినుల తొలగింపు వంటి చర్యలు గైకొనడం జరిగినదని న్యాయమూర్తి పేర్కొన్నారు.

విద్యార్థినులు ఖాళీ చేసిన భవనంలోని భాగాన్ని వదిలివేయవారికి అప్పగించలేదు.

ఇప్పుడే ఆ భవనం వదిలివేయవారికి అవసరంలేదనే విషయం నిర్వివాదమని తీర్పులో పేర్కొన్నారు.

నిజలింగప్పతో మురార్జి చర్చలు

నాయకత్వం ఎన్నిక సమస్యయై

న్యూఢిల్లీ, మార్చి 9— రాష్ట్ర మంత్రివర్గ ఏర్పాటు యదిరూపు ఇచ్చే నిమిత్తం విన్న కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను కలుసుకొన వలసియున్న, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అస్వస్థత కారణంగా ఆయనను కలుసుకొన లేదు.

డాక్టర్ సలహా మేరకు శ్రీ నిజలింగప్ప నేడు పూర్తి విశ్రాంతిని తీసుకొన్నారు. అయితే నేటి ఉదయం మాత్రం శ్రీ నిజలింగప్ప మురార్జి దేశాయ్‌ను కలుసుకున్నారు. నాయకత్వం ఎన్నిక సమస్య విషయమై ఇరువురు చర్చించి ట్లు తెలుస్తున్నది.

రేపు జరుగనున్న కాంగ్రెసు పార్లమెంటరీ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప హాజరౌతారు.

పంజాబులో ఫ్రంటు అధిష్ఠానవర్గం

చండీఘర్, మార్చి 9— పంజాబులో 11 అంశాలతో రూపొందిన ఉమ్మడి కార్యక్రమాన్ని అమలు జరపడంలో లోపాలు దానికై పీపుల్స్ యునైటెడ్ ఫ్రంటుకు చెందిన ఎనిమిదిమంది సభ్యులతో ఒక అధిష్ఠానవర్గం నియమించబడింది.

ఈ అధిష్ఠానవర్గం ఈ నెల 11 వ తేదీన ఇక్కడ తొలిసారి సమావేశం కాగలదు.

మంత్రివర్గ విస్తరణ విషయాన్ని కూడా ఈ అధిష్ఠానవర్గం పరిశీలించగలదు.

సాంస్కృతిక విప్లవానికి చైనా 'మిలిషియా' నుంచి తీవ్ర ప్రతిఘటన

—పీకింగ్ పత్రికల వెల్లడి

పీకింగ్, మార్చి 9—

రెండున్నర కోట్లుగల చైనా "మిలిషియా" సైన్యానికి చెందిన కొన్ని యూనిట్లు మావో సేటుంగ్ సాంస్కృతిక విప్లవాన్ని ప్రతిఘటించినట్టు చైనా పత్రికలు పేర్కొన్నవి

సాంస్కృతిక విప్లవంలో ప్రముఖపాత్ర నిర్వహించ వలసినదిగా కార్మికులను, రైతులను, విద్యార్థులను కోరుతూ చైనా కమ్యూనిస్టు పార్టీ అధికార రీత్యా విజ్ఞప్తి చేయడాన్నిబట్టి మావోకు "మిలిషియా" సైన్యంలో ప్రతిఘటన తీవ్రతరమైనట్టు స్పష్టం చేస్తున్నది.

మంచూరియాలో ప్రభుత్వ రహస్యపత్రాల అపహరణ

టోక్యో, మార్చి 9 — మంచూరియా రాష్ట్రంలో ప్రభుత్వానికి చెందిన రహస్య పత్రాలను పెద్దయెత్తున అపహరించినట్టు వార్తలు వస్తున్నవి.

మాంచూరియాలో ఈ విద్రోహదర్యలను నైన్యం అరికట్ట లేకపోతున్నదని పీకింగ్ రేడియో పేర్కొన్నది.

మావోకు తీవ్ర ప్రతిఘటన వున్నట్టు పీకింగ్ రేడియో అంగీకరించింది. ఇది ఇలా వుండగా హోనాన్ రాష్ట్రంలో తమకు గొప్ప విజయం లభించినట్టు మావో వర్గాలవారు చెప్పుకుంటున్నారు. హోనాన్ ముప్పిల్ కమిటీ మావో అనుకూల శక్తుల ఆధీనంలోకి వచ్చినట్టు కూడా పీకింగ్ రేడియో తెలియజేసింది.

కాంటన్‌లో వెయ్యిమంది మావో వ్యతిరేకుల అరెస్టు

కాంటన్ రాష్ట్రంలో వెయ్యిమంది మావో వ్యతిరేకులను చైనీస్ సైనికులు అరెస్టు చేసినట్టు హాంకాంగ్‌లో చైనాభాషా పత్రిక "మింగ్‌పావో" నిన్న తెలియజేసింది.

క్వాంటుంగ్‌లో అభివృద్ధి నిరోధకులు దాడిని సైనికుల సద్దతులో మావో విప్లవశక్తులు అణచివేసినట్టు ఆ పత్రిక పేర్కొన్నది.

పీకింగ్‌లో మావో ఆధిపత్యాన్ని సెలకొల్పుకొనడానికి ప్రజా భద్రత శాఖమంత్రి ఆధ్వర్యాన ఒక కమిటీని చైనీస్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం ఏర్పాటు చేసినట్టు పీకింగ్ నుంచి ఆవనీస్ పత్రికలు వార్తలను వంపినవి.

అటి కమిటీలనే షాంఘై, సియంగ్ టావో, మరికొన్ని నగరాలలో ఏర్పాటు చేసినట్టు మావో వర్గంవారు చెప్పుకుంటున్నారు.

అధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి "మెట్రోపాలిటన్ రివల్యూషనరీ కమిటీ"ని స్థాపించడానికి మావోను బలపరిచే 27 సంస్థలతో ఒక సంఘాన్ని నెలకొల్పినట్టు పీకింగ్‌లోని ఆవనీస్ పత్రికా విలేకరి వ్రాశారు.

విద్యావిధానంలో విప్లవాత్మకమైన మార్పు

తీసుకురావాలని శ్రీ కొఠారి సూచన

కన్పూరు, మార్చి 9—

విద్యావిధానంలో విప్లవాత్మకమైనమార్పు అవసరమని విశ్వవిద్యాలయాల గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ డి ఎస్ కొఠారి నిన్న సూచించారు

త్వరితగతిని మారుచెందుతున్న ప్రపంచంలో విద్యా విధానాలు కూడా తదుపరుగుణంగా మార్పుచెందుతూవుండాలని. నూతన పరిస్థితికి తగినట్టు విద్యా విధానం రూపొందాలని ఆయన సూచించారు.

ఇంజినీరింగ్, వ్యవసాయ విద్యా విభాగాలమధ్య సన్నిహిత సహకారం అవసరమని ఆయన అన్నారు.

కాన్పూరులో ఇండియన్ టెక్నాలజీ సంస్థ స్నాతకోపన్యాసం ఇస్తూ శ్రీ కొఠారి ఇప్పుడు ఇండియాలోని పెద్ద విశ్వవిద్యాలయాలలో వ్యవసాయ శాస్త్రాభివృద్ధికి సదుపాయాలు లేవని అందుచేత వ్యవసాయం అభివృద్ధికి, పరిశోధనకు సదుపాయాలు కల్పించడం ముఖ్యావశ్యకమని అన్నారు.

ఎనిమిది మెకానికల్ సంస్థల ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 9— దుర్గాపూర్ వద్ద మెకానికల్ ఇంజనీరింగ్ పరిశోధన అభివృద్ధి సంస్థను నెలకొల్పడానికి ఎనిమిది ప్రాంతీయ కేంద్రాల స్థాపనకు సమితి పరిశ్రమాభివృద్ధి కార్యక్రమం కింద పది లక్షల డాలర్లకు పైగా ఆర్థిక సహాయం లభిస్తుంది.

సమితి కిష్టాన సంస్థ ఈ కేంద్రాలను స్థాపిస్తుంది.

మద్రాసులో మూల లోహాల అన్వేషణకు మరొక పది లక్షల డాలర్ల సహాయం లభించవచ్చు.

రంచికచర్ల గ్రామ పంచాయతీ

వేలం నోటీసు

కృష్ణా జిల్లా, నందిగామ తాలూకా, కంచికచర్ల గ్రామ పంచాయతీ తాలూకా యీ దిగువ సుదహరించిన వేలములు 23-3-67 తేదీ గురువారము సాయంత్రము గం. 2-30 ని లకు పంచాయితీ ఆఫీసు వద్ద పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని బహిరంగవేలము వేయబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

	డిపాజిట్టు
1. 1967-68 సంవత్సరానికు కూరగాయల మార్కెట్టుకు రుసుములు వసూలుచేసుకొను హక్కు.	రు. 25/-
2. 1967-68 సంవత్సరానికు వంటి ఎదుపు ప్రోగుచేసుకొనే హక్కు.	50/-
3. 1966-67 సంవత్సర పంచాయితీ తాలూకు కంపోస్టు వేలం.	20/-
4. 1966-67 సంవత్సరానికు పంచాయితీ తాలూకు పాత వార్తాపత్రికలు వేలము.	10/-

టెండరు నోటీసు

కంచికచర్ల పంచాయతీకి యీ దిగువ సుదహరించిన వాటికి సీలు టెండర్లు 23-3-67 తేదీ గురువారము ఉదయము 11 గంటలకు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని, వారిచే అధికారము పొందిన మరొకరిచేగాని తీసుకొనబడును. అదేరోజు ఉదయము 11-30 ని లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో పరిశీలింపబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. పైపు డిజైన్ రచ్చిపు బండికి 1967-68 సంవత్సరానికు దున్నపోతును సప్లయిచేయుట. రు. 30/-
2. ఆఫీసుకు ఒక ఫిజిను హోలర్కాకు, టేబిలుతో కూడా సప్లయిచేయుట. రు. 15/-

(సం) తుమ్మల సాంబశివరావు.

ది. 8-3-67. ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

మంచూరియాలో ప్రభుత్వ రహస్యపత్రాల అపహరణ

టోక్యో, మార్చి 9 — మంచూరియా రాష్ట్రంలో ప్రభుత్వానికి చెందిన రహస్య పత్రాలను పెద్దయెత్తున అపహరించినట్టు వార్తలు వస్తున్నవి.

మాంచూరియాలో ఈ విద్రోహదర్యలను సైన్యం అరికట్ట లేకపోతున్నదని పీకింగ్ రేడియో పేర్కొన్నది.

మావోకు తీవ్ర ప్రతిఘటన వున్నట్టు పీకింగ్ రేడియో అంగీకరించింది. ఇది ఇలా వుండగా హోనాన్ రాష్ట్రంలో తమకు గొప్ప విజయం లభించినట్టు మావో వర్గాలవారు చెప్పుకుంటున్నారు. హోనాన్ ముప్పిల్ కమిటీ మావో అనుకూల శక్తుల ఆధీనంలోకి వచ్చినట్టు కూడా పీకింగ్ రేడియో తెలియజేసింది.

తిరుమల తిరుపతి దేవస్థానములు : తిరుపతి

టెండరు నోటీసు

ఆర్. టి. సి. నెం. ఎడివి VIII / ఇ. ఇ / 67 6-3-67 వ తేదీ

ఈ దిగువ పనులకై తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చే సీలు టెండర్లు కోరబడుతున్నవి. 22-3-1967వ తేదీన సాయంత్రం మూడు గంటలలోగా కాని లేదా అంతకుముందుగాని తిరుపతి టి. టి. దేవస్థానములు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు టెండర్లను పంపవలెను. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లేదా ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్‌కు గాని టెండరు డాక్యుమెంటు విలువను చెల్లించి వలసా పొంది తిరుపతి టి. టి. దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నుంచి టెండర్లు చేరడానికి నిర్ణయించిన చివరిరోజుకు ముందుగా కార్యాలయం పనిచేసే ఏ రోజునైనను టెండరు డాక్యుమెంట్లను పొందవచ్చును. ఏ కారణం చూపకుండా ఏ టెండరునయినను లేదా అన్నిటి నయినను తిరస్కరించే అధికారము, టెండరు ఆమోదించే అధికారులకు వున్నది.

సీ. నెం.	పని పేరు	పనివిలువ	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు	పూర్తిచేయు వలసినకాలం	టెండరు డాక్యుమెంట్ల విలువ
1	2	3	4	5	6
		రు.	రు.		రు.
1	టి. ఆర్. నెం. 236 ఎన్. వి. అర్ట్సు కాలేజి, ఫిజిక్స్ వర్కుషాప్ గాస్‌హౌస్, తిరుపతికి వాటర్ మెయిన్ & డిస్ట్రిబ్యూషన్ పైపుల సౌకర్యాలను కలుగచేయడానికి	49,100/-	1,230/-	మూడునెలలు	5/-
2	టి ఆర్. 237 న్యూ ఎస్. వి. అర్ట్సు కాలేజి, తిరుపతి వద్ద గాస్ మెయిన్&డిస్ట్రిబ్యూషన్ అప్ పైప్‌లైన్‌లను వేయడానికి	45,500/-	1 140/-	మూడునెలలు	5/-
3.	టి.ఆర్. నెం. 238 మ్యూజిక్ & డాన్స్ ఎస్. వి. కాలేజి, తిరుపతికి శానిటరీ పరికరాల ఏర్పాటుకు	17,200/-	430/-	రెండు నెలలు	2/-
4.	టి. ఆర్. నెం. 239 తిరుపతిలోని ఎస్. వి. విద్యా. కాలేజి మూడవ హాస్టల్‌కు శానిటరీ పరికరాలు ఏర్పాటు చేయడానికి	37,300/-	930/-	మూడునెలలు	5/-
5.	టి.ఆర్. నెం. 240, తిరుమల, టి.టి.సి., ఎ.టి.సి., & ఎస్. ఎం.సి.లలోని కాటేజలకు ఫర్నిచర్ సప్లయి చేయడానికి	14,000/-	350/-	రెండు నెలలు	2-/
6	టి.ఆర్. నెం. 241, తిరుమల, అంజనాద్రి నగరం, గరుడాద్రి నగరాలలో నిర్మాణంలో వున్న 80 కాటేజిలకు ఫర్నిచర్ వసతిని కలుగచేయడానికి	48,000/-	1,200/-	రెండునెలలు	2/-

(సం) ఎన్. చెంచురాజు,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

ఉన్నత పాఠశాలల వార్షికోత్సవాలు

ఆంధ్రపేట, మార్చి 9— గుంటూరు జిల్లా ఆంధ్రపేట ఫట వీరన్న, వీరకనాయ్య ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది.

చేటపాలెం వంపాయతీ సర్పంచ్ జనాబ్ సయ్యద్ యూసుఫ్ సాహెబ్ ఉత్సవం జరిపారు. అనంతరం ఆయన ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

సమావేశానికి వి. ఆర్. ఎస్. అండ్ వై.ఆర్.ఎస్. కాలేజీ కార్యదర్శి శ్రీ ఆచార్ల మూడి శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు. తమువరి "కళామందిరం" స్కూలు పత్రికకు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ వై. రంగనాయకులుశ్రేష్ఠి సభను ప్రారంభించారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరకచెంచయ్య నివేదికను సమర్పించారు. శ్రీ జి. ఎస్. బి. సోమయాజులు ప్రసంగించారు.

శ్రీ బి. ఎస్. ఫ్రేజర్ బహుమతులు అందచేశారు.

విద్యార్థులు విచిత్రవేషాలు, నాటికలు ప్రదర్శించారు. శ్రీ జి. వి. కృష్ణ వందన సమర్పణ కావించారు.

మంతెన

తరిగొప్పుల, మార్చి 9— మంతెన ఉన్నత పాఠశాల వార్షికోత్సవం గుడివాడ ఎ. ఎస్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎర్నేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

శ్రీయుతులు పెండ్యాల వెంకటకృష్ణ, ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వరరావు, వి. ఎస్. ఎస్. మూర్తి, ఎం. వి. సుబ్బారావు, అంగిలూరు సర్పంచ్ డి. త్రివిక్రమరావు, వి. లక్ష్మీనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

యువకులు శ్రీ పేర్ మీరాకు సన్మానం జరిపి, నూతన వస్త్రాలు బహూకరించారు.

శ్రీ ఎస్. రామకోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

సభానంతరం వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

దూబచర్ల

పశ్చిమగోదావరిజిల్లా దూబచర్ల హైస్కూలు వార్షికోత్సవం ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగింది.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. ఆశీర్వాదం నివేదికను సమర్పించారు.

శ్రీ జజ్జ వల్లభులు పురుషోత్తం ప్రసంగించారు.

విద్యార్థులకు బహుమతి ప్రధానం అనంతరం విచిత్రవేషాలు, నాటికలు ప్రదర్శించారు.

పాలకొల్లు

పాలకొల్లు, మార్చి 9— బంగారు రామారావు, చొటపల్లి వెంకటరత్నం ఫర పాలక ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శ్రీ కె. కృష్ణమాచార్య అధ్యక్షతన జరిగింది.

శ్రీ అత్యం నరసింహమూర్తి సభను ప్రారంభించారు. డాక్టర్ రాజా ఎకాకొవి స్కరణ చేశారు.

శ్రీయుతులు ఆర్. రామానుజులు రాయుడు, కె. సత్యనారాయణ, నందుల బుచ్చి మయ్య, బండ్యాల సూర్యనారాయణ, విద్యార్థి నాయకుడు రామకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎలమంచిలి గోపాలకృష్ణమూర్తి వార్షిక నివేదికను సమర్పించారు.

విద్వాన్ శ్రీమతి సౌదామిని బహుమతి ప్రదానం చేశారు.

సభానంతరం వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి

ట్యుటోరియల్ కాలేజి

స్థానిక ట్యుటోరియల్ కాలేజి వార్షికోత్సవం మారుతిటాకీస్‌లో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శ్రీ చెన్నుపరెడ్డి అధ్యక్షతన జరిగింది.

ప్రిన్సిపాల్ శ్రీ కొమాండూరి కృష్ణమాచార్యులు నివేదికను సమర్పించారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ షకీర్ అహమ్మద్, మాష్టర్ రాజు, కుమారి కె. విమలాదేవి, ప్రసంగించారు.

శ్రీ నందుల బుచ్చిరామయ్య వందన సమర్పణ కావించారు.

కోటనందూరు

కోటనందూరు, మార్చి 9— తూర్పు గోదావరి జిల్లా కోటనందూరులోని జిలా పరిషత్తు హైస్కూలు విద్యార్థి విజ్ఞాన సప్తాహ మహోత్సవం ఇటీవల జరిగినది. ఈ వారం రోజులు వివిధ విజ్ఞాన కార్యక్రమాలను నిర్వహించారు.

సర్వోదయ దినోత్సవం సభలో శ్రీయుతులు తేలి వెంకటసుబ్బారావు, నందిగాం నాగశ్రీహరి సర్వోదయ ధర్మాలను గురించి ఉపన్యసించారు.

పాఠశాల వార్షికోత్సవం సభకు అన్నవరం సమితి వైస్-ప్రెసిడెంటు శ్రీ దంతులూరి జగన్నాథరాజు అధ్యక్షత వహించారు. శ్రీ జి. నరసయ్య, శ్రీ ఆకెళ్ళ సత్యరావు ఉపన్యసించారు. శ్రీ మైలవరపు సుబ్బరాయశాస్త్రి నిర్వహణలో బాలికలు నృత్య నాటిక, బాలురు హాస్యనాటికలను ప్రదర్శించారు.

రూ 10 లకే రేడియో

బేటరీ సెల్స్‌తో ఏని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాగాలకూ గ్యారంటీ

గల జపాన్ తయారీ. ప్రపంచంలో సాధారణంగా అన్ని ప్రదేశాలనుంచి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2.00 అదనం. తోలుకేసు ఉచితం. వి. పి. పి. కి రాయండి. నవ్వనిచో సొము వాపసు చేయబడును.

American Trading Agency
Durgiana (R-3) Amritsar

వరికృతప్రకటనలు

పెండరు నోటీసు

నరసరావుపేట మునిసిపాలిటీ

1967-68 సంవత్సరానికి ఈ క్రింది వస్తువులు సరఫరా చేయుటకు నిర్ణీత ఫారంలో సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 23.3.67 వ తేదీ సాయంత్రము నాలుగు గంటలవరకు నర్సరావుపేట మునిసిపాలిటీ ప్రత్యేక అధికారిచే తీసుకొనబడును. టెండరు ఫారము ధర రు. 1.00. యితర వివరములు మునిసిపల్ కార్యాలయమునుండి పొందవచ్చును.

1. కిరోసిన్ ఆయిల్, డీసిల్ ఆయిల్ అండ్ మలేరియా ఆయిల్.
2. స్ప్రే టింగు అండ్ బైండింగ్.
3. కన్సర్వెన్సీ అప్లికల్స్.
4. సేవనరీ సామానులు.
5. కొబ్బరినూనె మరియు బార్ సోపులు.
6. పాటస్ గ్రీస్.

(సం) ఇ. రామచంద్రన్.
మునిసిపల్ ప్రత్యేక కార్యదర్శి.

పెండరు ప్రకటన

కైకలూరు గ్రామ పంచాయతీ

1967-68 సంవత్సరానికి కృష్ణాజిల్లా కైకలూరు గ్రామ పంచాయతీకి కావలసిన యీ దిగువ వస్తువులు సప్లయిచేయుటకు ది. 20-3-67వ తేదీ గురువారం గం. 4.00 వరకు సీలువేయబడిన టెండరు యీ దిగువ సంతకము చేసినవారిచే స్వీకరించబడును. అదే రోజు 4.30 గంటలకు రాబడిన టెండర్లు హాజరుకాదగిన టెండరుదార సమక్షమున తెరువబడును. టెండరు షరతులు, యితర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

1. స్టేషనరీ సామానులు. ధరావత్తు రు. 50/-
2. కన్‌టింజెన్సీ సామానులు. ధరావత్తు. రు. 30/-
3. లాంపింగు సామానులు. ధరావత్తు రు. 30/-
4. వాకి టేషను పరికరములు. ధరావత్తు రు. 2/-
5. 2 బట్టీపు కాయలకు ఎడ్డులను, డ్రయిపర్లను సప్లయి చేయుట. (ఒక్కొక్కదానికి) ధరావత్తు రు 30/-
6. DDT 75% ధరావత్తు రు 10/-
7. పాత పరికరములు. ధరావత్తు రు. 10/-
8. 1976 వ సంవత్సరానికి మంచినీటి చెరువులోని చేపలు. (ఒక్కొక్కదానికి) ధరావత్తు రు. 50/-

(సం) ఎస్. వీరాంజనేయులు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేరుసెనగ, రాగి పంటలకు తెగుళ్లు

చిత్తూరుజిల్లాలో వ్యాపిస్తున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) తిరుపతి, మార్చి 9—

చిత్తూరు జిల్లా తూర్పు తాలూకాలలో- ప్రధానంగా పుత్తూరు ప్రాంతంలో-వేరుసెనగ, రాగి పంటలకు తెగుళ్ళు వ్యాపిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ తెగుళ్ళ నివారణకు పంచాయతీ సమితుల అధికారులు తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు.

అయినా, వేరుసెనగకు తెగులు తగలకుండా పుండువలెనేగాని, ఒకసారి సోకిన దంటే పంట రాలుబడి పూర్తిగా తగ్గిపోతుందని భయపడుతున్నారు.

ప్రధానంగా వేరుసెనగ పూత పూచే కాలంలోనే తెగులు పడుతుంది. దీనిలో ఎన్ని నివారణోపాయాలు తీసుకున్నా, భూమిలో దిగుతున్న పూదలు చెడిపోవడం జరుగుతుంది. చెట్టు తెగులు నుంచి కోలుకున్నా ఆ పంట నాశనమవుతుంది.

గత ఆగస్టు, సెప్టెంబరు నెలలలో వేసిన వేలాది ఎకరాల వేరుసెనగ ఈ ప్రాంతాలలోనంతటా దెబ్బతిన్నది.

ముందు జాగ్రత్తలు గైకొనకుంటే ఈ తెగులు ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించే ప్రమాదం వున్నదని భావిస్తున్నారు.

గత నవంబరు, డిసెంబరు నెలలలో వరి పైరుకు పడిన "మోగు తెగులు" లేక "అగ్ని రోగం" వల్ల నేడు జిల్లా మొత్తంపై రైతాంగం బాధలు అనుభవిస్తున్నారు.

ఈ తెగులువల్ల దెబ్బతిన్న వరి పైకి బాగా పండినట్టు కనిపిస్తున్నా, కళ్ళంలో మాత్రం రాలిన గింజలన్నీ పట్టిపప్పు వాటిని పోతపోస్తే పట్టిగింజలు నాలుగవ వంతుకూడా మిగలడంలేదని చెబుతున్నారు.

గత సంవత్సరం వేరుసెనగ, వరిపైన్లు తెగుళ్లుపడి పాతిక వంట కూడా గిట్టుబాటు కాని స్థితిలో జనవరి. ఫిబ్రవరి మాసాలలో వేసినవేరుసెనగ తిరిగి తెగులుకు గురికావడం ఈ ప్రాంతం రైతాంగంలో తీవ్రమైన అలజడికి కారణభూతమవుతున్నది.

చక్కెర మిల్లును మూసివేస్తారా?

తిరుపతి, మార్చి 9—

చిత్తూరు సహకార చక్కెర మిల్లును ఈ నెల 11 వ తేదీనుంచి మూసివేస్తారని తెలుస్తున్నది. చాలినంతగా చెరకు సరఫరా కాకపోవడమే ఇందుకు కారణంగా మిల్లు యాజమాన్యం వర్గాలద్వారా తెలుస్తున్నది.

11 వ తేదీన చెరకు సప్లయి చేసేవారు వెంటనే చేయవలసినదిగూడా మే నే జి మెంటు రైతులకు తెలియచేసినట్టుకూడా తెలుస్తున్నది.

కావలి అసెంబ్లీ సీటుకు ఎన్నికైన ఇండిపెండెంటు

శ్రీ జి. సుబ్బానాయుడు

మంగళగిరిలో కుట్టుమిషన్ల బహుమతి

ప్రభుత్వ సంక్షేమశాఖ ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, మార్చి 9— మంగళగిరిలో ప్రభుత్వ సంక్షేమశాఖ ఆధ్వర్యాన నడుపబడుతున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో గత సంవత్సరం శిక్షణ పొందిన యిరవై హరిజన మహిళలకు నిన్న పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి వెంకట్రామారెడ్డి కుట్టుమిషన్‌లు పంచారు.

ప్రతి సంవత్సరం ఈ కేంద్రంలో శిక్షణ పొందినవారికి ఉచితంగా రు. 350/-లు ఖరీదుగల మిషను, సామానులు ఒక్కొక్కరికి బహూకరిస్తున్నారు.

ఈ సంవత్సరం 20 కుట్టుమిషనులు హరిజన మహిళలకు పంచారు. కేంద్రం ప్రిన్సిపాల్ జనాబ్ ఎం. ఏ. రజాకు గత సంవత్సరం సెంటర్‌లో జరిగినపని వివరించారు.

మంగళగిరిలో విద్యార్థుల సమ్మె

మంగళగిరి, మార్చి 9— స్థానిక సి. కె. హయ్యర్ సెకండరీ స్కూలు విద్యార్థులు సుమారు 12 వందల మంది ఈ నెల ఆరవ తేదీ నుంచి సమ్మెను ప్రారంభించారు.

స్కూలులో గత కొన్ని నెలలనుంచి విద్యార్థులలోను, ఉపాధ్యాయులలోను రెండు వర్గములుగా చీలి ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకొనుచున్నారని ఒక వర్గములోని అసిస్టెంటు హెడ్‌మాస్టరును తొలగించమని విద్యార్థులు కోరుతూ సమ్మె చేయుచున్నట్టు తెలియవచ్చింది.

ఈ సమ్మెకు ఒకవర్గంవారు ప్రోద్బలం యిచ్చినట్టు తెలిసింది. ఈ స్కూలు హెడ్ మాస్టరుమీద పిల్లల తల్లి, దండ్రుల సంఘం వారు కొన్ని ఆరోపణలతో జిల్లా విద్యాశాఖాధికారికి మహజరు పంపారు. ఇటీవల విద్యాశాఖాధికారులు విచారించి వెళ్ళారు.

పిప్పరలో నాటికల పోటీలు

యువశ్రీ నాటకకళా పరిషత్తు ఆధ్వర్యాన

పిప్పర, మార్చి 9— యువశ్రీ నాటకకళా పరిషత్ ఆధ్వర్యాన ఇక్కడ ఫిబ్రవరి 25వ తేదీనుంచి మార్చి ఒకటవ తేదీరకు నాటికల పోటీలు జరిగాయి.

పెంటపాడు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నండూరి రామకృష్ణమాచార్య వీటికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతవహించారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ యం. వి రామరాజు సభికులకు స్వాగతం చెప్పారు.

ప్రఖ్యాత సినీ నటుడు శ్రీ వి. రామమోహన్‌ను పరిషత్ తరపున శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణ నూతన వస్త్రాలిచ్చి సన్మానించారు.

"ఇంటిదొంగ" నాటిక ఉత్తమ ప్రదర్శనంగా నిర్ణయించి సినీనటుడు శ్రీ కాంతారావు షీల్డు బహూకరించారు. ఈ నాటికను పెనుగొండ ప్రెండ్సు యూనియన్‌వారు ప్రదర్శించారు.

ఉత్తమ ద్వితీయ ప్రదర్శనంగా "ఉలిపికట్టె" నాటికకు షీల్డు లభించింది. దీనిని శ్రీ భాస్కర్ ఆర్ట్సు థియేటర్‌వారు ప్రదర్శించారు.

ఉత్తమ నటుడుగా శ్రీ పి. యస్. యస్. రెడ్డి, ఉత్తమ ద్వితీయనటుడుగా శ్రీ కృష్ణమోహన్, ఉత్తమ నటిగా శ్రీమతి పై. పద్మలత. ద్వితీయ ఉత్తమ నటిగా కుమారి విజయలక్ష్మి, ఉత్తమ హాస్య నటుడుగా శ్రీ ఎం. వి. పల్లంరాజు, ఉత్తమ విలన్‌గా శ్రీ నిట్టల కృష్ణమూర్తి ఎన్నికైనారు.

ఉత్తమ రచనకు "తెర వెనుక" రచయిత శ్రీ నూకల నారాయణరావుకు ఉత్తమ దర్శకత్వానికి శ్రీ టి. నర్సింహారావుకు బహుమతులు అందజేశారు.

వెంకటాపురంవద్ద గ్రామలక్ష్మి శిక్షణ శిబిరం

భద్రాచలం, మార్చి 9-పంచాయతీసమితి ఆధ్వర్యాన ఇటీవల వెంకటాపురంవద్ద గ్రామలక్ష్మి శిక్షణ శిబిరం నిర్వహించబడినది. 50 మందిస్త్రీలు ఈ శిబిరంవద్ద శిక్షణపొందారు. ఈ శిబిరానికి శ్రీమతి సత్యవతి ప్రారంభోత్సవం చేయగా, శ్రీమతి తులశమ్మ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీమతి ఎం. ధనలక్ష్మి వందనసమర్పణ చేశారు.

నిజాం మృతికి ఆంధ్ర మహాజన సభ సంతాపం

అమలాపురం, మార్చి 9— ఆంధ్ర మహాజన సభ ఆధ్వర్యాన నైజాం నవాబు మృతికి ఇటీవల ఇక్కడ సంతాప సభ జరిగింది. ఈ సభకు శ్రీ జి. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్‌కు చెందిన జనాబ్ మౌలాలి హుసేన్ సయ్యద్ హసిమత్ హుసేన్ కతాబ్ సాహెబ్ ప్రార్థన చేశారు.

ఆంధ్రపదేశ్‌కు, ఇండియాకు నిజాం ఒక గొప్ప పౌరుడని అధ్యక్షులు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రపంచంలో పేరుగల ధనికుడయినను, అతి సామాన్య జీవితాన్ని మాత్రమే గడిపారని ఆయన అన్నారు. ఈ సందర్భంలో శ్రీయుతులు సుబ్బారావు, హెచ్. ఇ. హెచ్. మీర్ బరకత్ అలీఖాన్‌బహదూర్, డబ్ల్యు వి. సుబ్బారావు, ఎ. పేరిశాస్త్రి, సి. ఎస్. రావు, శ్రీమతి వి. జాన్సీ లక్ష్మీబాయి ప్రభృతులు ప్రసంగించారు. నిజాం గుణగణాలనుగురించి ఈ సందర్భంలో శ్రీ వి. లక్ష్మీపతిరావు ప్రత్యేక గేయాన్ని చదివారు. ప్రజలను నిజాం చేసిన సేవలను గురించి శ్రీ ఎస్. ఎం. అబ్బాస్ ప్రసంగించారు.

స్వర్గీయ నిజాం హెచ్. ఇ. హెచ్. నవాబ్ మీర్ ఉస్మాన్ అలిఖాన్ బహదూర్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ శ్రీ కె. సచ్చిదానందరావు ఈ సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ పి. తమ్మేశ్వరరావు వందన సమర్పణ చేశారు. జాతీయ గీతంతో సభ ముగిసింది.

గుడివాడలో శ్రీమతి అడ్డుమిల్లి నాగరత్నమ్మ కాలధర్మం

గుడివాడ, మార్చి 9—గుడివాడ తాలూకా చంద్రాలకు చెందిన శ్రీ దిగ్గిశేషులు శ్రీ అడ్డుమిల్లి వెంకటకృష్ణయ్యగారి భార్య శ్రీమతి నాగరత్నమ్మ ఏడవ ఉదయం ఇక్కడ కాలధర్మం చెందారు. వీరికి ఇరువురు కుమార్తెలు, ముగ్గురు పుత్రులు ఉన్నారు. స్వస్థలం కైకలూరు తాలూకా పైనాక.

ఆకాశవాణి

శనివారం, మార్చి 11

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బజారు ధరలు, 6.55 వినోద సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7.30 పాలవెల్లి, 8.30 వాద్య బృందం, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణభారతి, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.15 వాద్యబృందం, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 పంటసీమలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 7.30 విజ్ఞానశాస్త్ర సమీక్ష: 7.45 బందోపంత్, 8.00 కల్పలత- కోరలు కోరిన పాటలు, 8.30 రేడియో న్యూస్ రీల్, 8.40 లలిత సంగీతం, 9.20 వినోద సంగీతం, 9.30 అఖిలభారత సంగీతం, 11.05 జనగణమన, పసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 7.00 తెలుగులో వార్తలు, 7.10 సంగీత శిక్షణ, 7.30 గానమధుర, 7.45 సుగంధ సంగీత్, 8.30 విజయవాడ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణభారతి, 1.40 చిత్రపథి పే, 1.50 తెలుగులో వార్తలు, 2.00 సుగంధ సంగీత్, 3.30 బాలానందం, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 విజయవాడ వలె, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, వినోదసంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.30 విజ్ఞానశాస్త్ర పరిశోధన సమీక్ష, 7.45 నాటిక, 8.10 పరివర్తన చక్రాలు, 8.30 రేడియో న్యూస్ రీల్, 8.4 చిత్రసీమ, 9.30 అఖిలభారత సంగీత, 11.10 వాతావరణ సూచన, జనగణమన, పసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (33.55 కిలోసై)

ఉ॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 11.45 కిలయ విద్వాంసుడు: వయోలిన్, 12.30 హైదరాబాద్ ఎ వలె, 2.10 చిత్రసీమ, 2.30 ఎస్. గోపాలరత్నం, 3.30 హైదరాబాద్ ఎ వలె, సా॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 8.20 నిలయ విద్వాంసుడు: వయోలిన్, 8.30 హైదరాబాద్ ఎ వలె, 9.20 వినోద సంగీతం, 9.30 హైదరాబాద్ ఎ వలె, 11.10 వాతావరణ సూచన, జనగణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 బజారు ధరలు, 6.45 సంగీతామృతం, 8.00 ఎస్. రమణి: వేణువు, 9.00 మెల్లిశై: 9.15 మయూరం వేణుగోపాల అయ్యర్, 10.15 సంగీత మంజరి, 10.30 మధుర గీతం, మ॥ 12.00 ఇందిరా వెంకటరత్నం, 12.30 అయ్యణవలకవి కృతులు: కొట్టయూర్ తంగవేలు, 1.00 ఇందిరా వెంకటరత్నం, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, 2.10 వి. ఎ. మోహనరంగం: వేణువు, 2.40 మయూరం వేణుగోపాల అయ్యర్, 3.10 ఆర్. సావిత్రి, సా॥ 5.00 సి. వి. మోహనరంగం, వేణువు, 5.30 సంగీత మంజరి, 6.00 వీణా సంగీతం, 6.20 చిత్రగానం, 6.45 ఆర్. సావిత్రి, 7.30 వ్యవసాయదాడులకు, 9.15 సంస్కృత కార్యక్రమం, 9.40 అఖిలభారత సంగీతం, 11.00 వాద్యగోష్ఠి, 11.30 పామాలై, 12.00 జనగణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.00 మద్రాస్ ఎ వలె, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి, 7.30 మద్రాస్ ఎ వలె మ॥ 11.55 మద్రాస్ ఎ వలె, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.05 మద్రాస్ ఎ వలె, 6.20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చిత్రగానం, 7.30 గీతమాలిక, 8.45 వాద్య సంగీతం, 9.20 వినోద సంగీతం, 11.05 వాతావరణ సూచన, జనగణ మన, ప్రసార సమాప్తి.

లాభదాయకం, అధునాతనం అయిన చిన్న తరహా కుటీర పరిశ్రమ

కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి

కొద్ది పెట్టుబడితో పూర్తికాలికంగా కాని, సహాయ పరిశ్రమగాకాని, లఘుపరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు "అధునాతన కుటీర పరిశ్రమలు" అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన చిన్నతరహా పరిశ్రమల గూర్చి మూడవదా రాలు దొరకుచోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లఘుపరిశ్రమలకు ప్రభుత్వ సహాయం వగైరా ఎన్నో విషయాలు దీనిలో ఉన్నాయి. 960 పుటలు. 350 బొమ్మలు. గుడ్డబైండ్ ప్రతి ధర రు.15-50; తపాలఖర్చు రు. 1-35. ఇతరప్రతులు ఇంగ్లీషు. మరాఠీ రూ. 15-50. హిందీ రూ. 16-00. గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రు. 18-00.

COTTAGE INDUSTRY (A. J. N-29)
P. O. 1262 Behind Recruiting Office Near Red Fort, Jamuna Ra. DELHI-6 T'Phone 262835.

భావదేవరపల్లి గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా దివి తాలూకా. భావదేవరపల్లి గ్రామ పంచాయితీ పరియాలో ఈ దిగువ నదహరించిన పనులు చేయుటకుగాను ఈ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేసిన టెండర్లు 10-3-1967 వ తేదీ సాయంకాలము 2 గంటలకు తీసుకొనబడి అదే రోజున 2.30 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనివివరము	ఎస్టిమేటు రు.	డిపాజిట్టు రు.
1.	పిషరీస్ రోడ్డునుండి హైస్కూలు కల్వర్టు వరకు మట్టి రోడ్డు రిపేర్లు చేయుట.	3900.00	150.00
2.	పిషరీస్ రోడ్డునుంచి బోగాది నాగిరెడ్డిగారి సరిహద్దు వరకు మట్టిరోడ్డు వేయుటకు.	1200.00	60.00
3.	3 వ నెంబరు కాలువనుండి తోట తాతయ్య ఇంటి ప్రక్కగా పెటలు రోడ్డువరకు మట్టిరోడ్డు రిపేర్లు చేయుటకు.	1000.00	50.00
4.	మరిశెట్టి రామారావు యింటివద్దనుండి పనకా వెంకటరత్నం ఇంటివరకు మట్టిరోడ్డు వేయుటకు	850.00	50.00
5.	పెద్దపూరు దాని స్లాటు పొరము చేయుటకు.	600.00	30.00
6.	పిషరీస్ రోడ్డునుండి పేపేటి రాములు ఇంటి ప్రక్క దొంకను లెవిల్ చేయుటకు మట్టిరోడ్డు వేయుటకు.	220.00	15.00
7.	చందు సీతారామయ్య ఇంటివద్దనుండి ముమ్మారెడ్డి రాఘవయ్యగారి యింటివరకు మట్టిరోడ్డు వేయుట	500.00	50.00
8.	ఎలిమెంటరీస్కూలు దగ్గరనుండి కమ్మనమోలు డ్రైనీ వరకు మురుగుకాల్వ త్రవ్వుటకు.	1000.00	50.00
9.	మురుగు కాల్వలు రిపేరుచేయుటకు.	680.00	35.00

ఆర్. సాంబశివరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

బంటుమిల్లి పంచాయితీ

ప్రకటన

బంటుమిల్లి తాలూకా బంటుమిల్లి గ్రామ పంచాయితీలో ఈ క్రింద నదహరించిన వేలం పాటలు జరుపుటకున్నవి. మరియు అవసరమైన వస్తువులు మొదలగునవి సప్లయి చేయుటకున్నవి. టెండర్లు 13-3-67 తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 4 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. వేలం పాటలు సదరు పైకెత్తిన పైము 12 గంటల నుండి వేలం పాటలు జరుపబడును. టెండర్లుగాని, వేలంపాట పాడదలచుకొన్నవారుగాని నిర్ణయించిన ధరావత్తు చెల్లించిన మీదటనే పాల్గొనవలెను. ఇతర వివరములు, షరతులు, ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వివరము	డిపాజిట్
1. 1967-68 సంవత్సరం రోజువారీ మార్కెట్‌లో ఫీజులు వసూలు చేసుకొను హక్కు.	రు. 50/-
2. 1967-68 సంవత్సరం వారపుసంత మార్కెట్‌లో ఫీజులు వసూలు చేసుకొను హక్కు.	50/-
3. 1966-67 సంవత్సరం కంపోస్టు వేలం వేయుట.	10/-
4. 1966-67 సంవత్సరం పాత దినపత్రికల వేలం.	5/-
5. విరిగిపోయిన పాత లైటు స్తంభములు వేలం.	5/-
6. తెగిపోయిన పాత 50 అడుగుల మెటాలికి చేపు	5/-
7. 1967-68 సంవత్సరం రబ్బీపీ బందీకి ఎద్దును సప్లయిచేయుట.	25/-
8. స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుట.	15/-
9. లైటింగు అరికర్ల సప్లయి చేయుట. (వీధి దీపములకు)	10/-
10. ఇనుప దీపపు లోపల అరగలవి సప్లయిచేయుట.	15/-
11. చెక్కు కావడి పెట్టె సప్లయి చేయుట.	5/-
12 1967-68 సంవత్సరానికి వీధి దీపములకు అవసరమైన రెల్ల కిర్సనాయిలు సప్లయిచేయుట.	10/-
13. సిమెంటు తూములు 1 అడుగు డయా మీటరు 6 అడుగుల పొడవు గలవి-24 తూములున్ను 1½ అడుగుల డయా మీటరు, 6 అడుగుల పొడవు గలవి—2 తూములున్ను, మరియు 2½ అడుగుల డయా మీటరు, 4 అడుగుల పొడవు గలవి—1 తూమును, కాల్కిలోసహా సప్లయి చేయుట.	20/-
14 సిమెంటు డ్రెయిన్ బిన్నులు 3 అడుగుల డయా మీటరు, 3 అడుగుల ఎత్తుగలవి, 24 సప్లయి చేయుట.	10/-

N. B :- అయిటములు 13, 14 లలోని వస్తువులు సప్లయిచేయుటకు గవర్నమెంటువారి అప్రూవల్ పొందిన వారివద్దనుండి మాత్రమే టెండర్లు స్వీకరింపబడును. టెండర్లతోపాటు అప్రూవల్ కాపీని జతపర్చవలెను.

(సం) ఎమ్. సూర్యనారాయణమూర్తి B. A.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

క్రీడాభిరామం

అంతర్‌రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్
దక్షిణమండలం పోటీలలో ఆంధ్ర గెలుపు

హైదరాబాద్, మార్చి 9— నిన్న ఇక్కడ జరిగిన సౌత్‌జోన్ ఇంటర్-స్టేట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్ర పెటరన్ గుజరాత్‌ను 4-1 తో ఓడించారు. ఆంధ్ర మెన్, జూనియర్స్ సికింద్రాబాద్ క్లబ్ కోర్టువద్ద ఫైనల్స్ ఆడుతున్నారు.

ఎస్. పి. మిశ్రా, ఎస్. ఎస్. మిశ్రాలు మొన్న గుజరాత్‌పై 2-0 స్కోరుతో లీడింగులో వున్నారు. వారు నిన్న 5-0 తో గెలుపొందారు.

మహారాష్ట్రకు చెందిన ఉదయకుమార్ ఎస్. పి. మిశ్రాపై 6-4తో మొదటి సెట్టును గెలిచారు. తదుపరి శివప్రకాష్ తన నైపుణ్యంతో మూడు సెట్లను సునాయాసంగా గెలుచుకొన్నారు: ఫలితాలు ఈకింద ఇవ్వబడినవి.

మెన్ (ఫైనల్): ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రపై 2-0 తో గెలిచింది. ఎస్.ఎస్ మిశ్రా (ఆంధ్రప్రదేశ్), ఎ రాండే (మహారాష్ట్ర)పై 6-3, 6-0, 6-1 తో గెలుపొందారు. ఎస్. పి. మిశ్రా (ఆంధ్రప్రదేశ్), ఉదయకుమార్ (మహారాష్ట్ర)పై 4-6, 6-1, 6-1, 6-2 తో గెలుపొందారు.

మెన్ (సెమీఫైనల్): ఆంధ్రప్రదేశ్ గుజరాత్‌ను 5-0తో ఓడించింది ఎస్. పి. మిశ్రా, ఎస్ ఎస్. మిశ్రాలు సునీల్‌పటేల్-మాహూర్ వాలాలను 6-0, 6-3, 6-2 లతో ఓడించారు. ఎస్. శ్రీనివాసరావు, నరేంద్ర ప్రకాష్‌పై 7-5 6-4, 6-3లతో గెలిచారు. శంభూనాథ్ మిశ్రా, హలాని పై 6-2, 6-2, 6-2 లతో గెలుపొందారు.

టెటరన్స్: ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌ను 4-1తో ఓడించింది. భగవాన్‌దాస్, వీరభద్రరావు (ఆంధ్రప్రదేశ్)లు మాహూర్ వాలా, కెకోబాద్ (గుజరాత్)లను 6-1, 6-2లతో ఓడించారు. వీరభద్రరావు (ఆంధ్ర ప్రదేశ్) కోకోబాద్ (గుజరాత్) ను 6-1 6-2 లతో ఓడించారు. ఎతిరాజులు (ఆంధ్రప్రదేశ్) మాహూర్‌వాలా (గుజరాత్) పై 4-6: 7-6 6-0 తో గెలుపొందారు.

జూనియర్స్: ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలు 1-1 తో డ్రా అయినవి. సత్యనారాయణ (అం. ప్ర.), ఆశోక్‌గుప్త (మహారాష్ట్ర) ను 6-0, 6-4 తో ఓడించాడు.

ఎ. రెవడే (మహారాష్ట్ర) భానుమూర్తి (అం. ప్ర.) పై 6-1 6-3 తో గెలుపొందాడు.

కలకత్తా రంజీట్రోఫీ సెమీఫైనల్స్‌కు బెంగాల్ జట్టు

కలకత్తా, మార్చి 9— నేడు ఇక్కడ ఈడెన్ గార్డెన్స్‌వద్ద జరుగుతున్న రంజీట్రోఫీ సెమీ ఫైనల్స్‌లో రాజస్థాన్‌పై ఆడడానికి బెంగాల్ జట్టుకు వంకట్‌రాయ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారని నిన్న ప్రకటించారు.

జట్టు: వంకటీరాయ్ (కెప్టెన్), ఎస్. ఎస్. మిశ్రా, ఎ. రాయ్, పి గోస్వామి, ఎస్ గుహ, జె. గోష్, ఆ. జీజీబారయ్ (వికెట్ కీపర్), డి. సర్కార్, టి. రోస్ ఎస్. నాథ్, సేమాయ్‌రాయ్‌దేవ్ ముఖర్జీ 12వ వాడుగా వ్యవహరిస్తారు.

రిజర్వ్స్: ఆర్. సర్కార్, జె. సర్కార్, టి. జె. బెనర్జీ.

క్విలన్‌లో జాతీయ కుస్తీ పోటీలు

ఆంధ్ర జట్టు ఎన్నిక

హైదరాబాద్, మార్చి 9— క్విలన్‌వద్ద మార్చి 12 నుంచి 19 వ తేదీవరకు జరిగే జాతీయ 17 వ కుస్తీ పోటీలో పాల్గొనేందుకై ఆంధ్ర ప్రదేశ్‌నుంచి తొమ్మిదిమంది పట్టులు కల జట్టును కార్యదర్శి మహమ్మద్ ఖాన్‌ఖాన్ నిన్న ప్రకటించారు.

నవంబర్‌లో ఢిల్లీవద్ద జరిగే ప్రపంచ కుస్తీ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనేందుకై ఇండియా ప్రతినిధులను క్విలన్ పోటీలలో నిర్ణయిస్తారు.

ఈ కింద్దివారు ఆంధ్రప్రదేశ్ జట్టులోని సభ్యులు:

బుస్కిలో కిషన్‌సింగ్ దాలో (లాలా పహల్వాన్ అఖాడ) రామదాస్ (డి. వి.) (ఆర్. మిల్), పలామియా (దక్షిణ మధ్య రైల్వే).

పై: తులసిరామ్ (సిటి పోలీసు) వరకుమార్ (దక్షిణ మధ్య రైల్వే) బాంటం: మున్నాలాల్ (హనుమాన్ వ్యాయామశాల) ఎం. ఎర్లయ్య (తంతి తపాల శాఖ).

ఫెదర్: నీలకాంత్ (హనుమాన్ వ్యాయామశాల) లైట్: పి. పల్లే (దక్షిణమధ్య రైల్వే).

మేనేజర్: కె. వీరప్ప, హనుమాన్ వ్యాయామశాల.

కోచ్: ఆర్. ఎస్. విష్ణుకుమార్ (ఎన్. ఐ. ఎస్.) దక్షిణ మధ్యరైల్వే).

హైదరాబాద్‌లో నెహ్రూ మెమోరియల్ ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాద్, మార్చి 9— నెహ్రూ మెమోరియల్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు మార్చి 12 వ తేదీ నుంచి ఇక్కడ గోషమహల్ స్టేడియంవద్ద జరుగుతాయి

ఈ సంవత్సరం గోషమహల్ స్టేడియం అధునాతనంగా తయారుచేసి పోటీలను జరపాలని టోర్నమెంటు నిర్వాహకులు నిశ్చయించారు.

విజయవాడలో డాక్టరు పి.వి. రంగారావు మృతి

విజయవాడ, మార్చి 9— ఇక్కడి గాంధీనగరంలో ప్రసిద్ధ డాక్టరు, వటులు శ్రీ పి. వి రంగారావు నిన్న ఉదయం గుండెజబ్బువల్ల హాస్పిటల్‌లో మృతి చెందారు. ఈయన వయస్సు 49 సంవత్సరాలు. భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

నిజాం నవాబు మృతికి నిడదవోలులో సంతాపం

నిడదవోలు, మార్చి 9— ఇక్కడి మహమ్మదీయులందరు మొన్న మసీదులో జనాబ్ అహమ్మదుల్లాఖాన్ అధ్యక్షతన సమావేశమై నిజాం సంస్థానాధిపతి ఉస్మాన్ అలీఖాను మృతి పట్ల తమ గాఢ సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు.



విజయవాడలో మహాశివరాత్రి

కృష్ణ స్నానాలకు మూడు లక్షల మంది రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 9— మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నేడు ఇక్కడ మహరు మూడు లక్షల మంది స్నానాలు చేశారు

ఉదయంపూట పుష్కరంఘాట్ నుంచి కృష్ణా బ్రిడ్జ్ ఎగువవరకు జనంతో కిక్కిరిసిపోయింది.

పరిసరప్రాంతాలనుంచి టూరిస్టుబస్సులు, ఆర్.టి.సి. బస్సులు, రైళ్లు, తదితర వాహనాల ద్వారా సుమారు రెండు లక్షల యాత్రికులు ఇక్కడకు వచ్చినట్టు తెలియవచ్చింది.

ఉదయం పూట కాశేశ్వరరావు మార్కెట్ వద్ద నుంచి కృష్ణా బ్రిడ్జ్ వరకు జనసమర్థంవల్ల వాహనాల రాకపోకలకు అటంకం కలిగింది.

శివరాత్రి సమయంలో స్నానాలు చేయడానికి ఇంతమంది ఎప్పుడూ ఇంత జనం రాలేదని ఇక్కడివారు అన్నారు.

ఒకే ఆవుకు నాలుగు దూడలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాజ, మార్చి 9— కృష్ణాజిల్లా దివి తాలూకా కాజగ్రామంలో నిన్న యార్లగడ్డ సూర్యనారాయణ ఆవుకు నాలుగు దూడలు పుట్టినవి. వీటిలో ఒకటి కోడెదూడ, మిగతా మూడు మాత్రం పెయ్యి దూడలు, ఆవు, దూడలు కులాసగానే వున్నవి.

స్థానిక పశువుల ఇన్‌స్పెక్టరు శ్రీ పై. వెంకటేశ్వరరావు వచ్చి వీటికి చికిత్స చేశారు. ఈ అపురూపాలను చూడడానికి వేలాది ప్రజలు తండోపతండాలుగా వచ్చి వింతగా చూచివెడుతున్నారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చేసిన విధాన ప్రకటనలో కొత్త విషయాలేవీ లేవని కేరళ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ కరుణాకరన్ వ్యాఖ్యానించారు.

యు.పి. బీహార్ రాష్ట్రాలకు 225 లక్షల విలువగల ఆహారధాన్యాల సప్లయి

-ప్రపంచసంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 9— దుర్భిక్షానికి గురైన బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు 225 లక్షల రూపాయల విలువగల జొన్న, మొక్కజొన్న సరఫరా చేయాలని ప్రపంచ ఆహార కార్యక్రమ సంస్థ నిర్ణయించినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు

డిసెంబర్ ఒకటవ తేదీన ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ 30 వేల టన్నుల గోధుమను సరఫరా చేసింది.

పాకిస్తాన్‌కు గోధుమలు

పాకిస్తాన్‌లో పిల్లలకు, వృద్ధులకు అంగవైకల్యం పొందినవారికి, వరద బాధితులకు 15 లక్షల డాలర్ల విలువగల గోధుమలను, తదితర కాయధాన్యాలను సరఫరా చేయగలమని ప్రపంచ ఆహార కార్యక్రమ సంస్థ తెలియచేసింది.

ఇండియారు మరింత ఆహార సహాయం అవశ్యకత

ఇప్పటివరకు లభించిన విదేశ ఆహార సహాయం కంటె వర్తమాన సంవత్సరంలో మరింత ఆహారం సహాయం అవసరమని భారత ఆహార మంత్రిత్వశాఖ ఉద్యోగి నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ సమావేశంలో భారత ఉద్యోగి శ్రీరామ్‌శరణ్ ప్రసంగిస్తూ, ఈ ఏడాది ఇండియా ఆహార ధాన్యాల ఉత్పత్తి గత సంవత్సరంకంటే ఎక్కువ పుంజుకోవచ్చునని అన్నారు. గత ఏడాది ఇండియాలో ఏడు కోట్ల 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. అయితే 1964-65లో 890 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగినది.

ఈ ఏడాది ఎనిమికోట్ల నుంచి ఎనిమి కోట్ల 30 లక్షల టన్నుల వరకు ఆహార ధాన్యాల ఉత్పత్తి పుంజగలదని ప్రాథమిక అంచనాలన్నల్ల వెల్లడియైనదని, అయితే ఉత్పత్తి అంతకంటే తక్కువగా వుండవచ్చునని శ్రీ రామశరణ్ అన్నారు.

ఇండియాలో కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా బీహార్, ఉత్తర ప్రధాన రాష్ట్రాలలో ఈ ఏడాది కూడా వర్షాలు లేవని ఆయన అన్నారు.

గడచిన ఏడాది పెద్దయెత్తున ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొన్నప్పటికి 1965లో తలసరి లభించిన దానికంటే తక్కువగా ఆహారధాన్యాలు లభించినవని శ్రీ రామశరణ్ తెలియచేశారు.

సైనిక కూటాలపట్ల ఇండియా, ఇరాక్‌ల ప్రాతికూల్యం: విదేశాంగమంత్రుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 9— అంతర్జాతీయ సహకారానికి అంతరాయంగా వున్న సైనిక సంధుల పట్ల ఇండియా, ఇరాక్ విదేశాంగ మంత్రులు తమ ప్రాతికూల్యం వ్యక్తపరచారు

ఇరాక్ విదేశాంగమంత్రి డాక్టర్ అబ్దాల్ అల్ పచాచీ ఇండియా సందర్శన ముగింపు సందర్భంలో సంయుక్త ప్రకటనను జారీచేస్తూ ఈ విషయం స్పష్టపరచారు. అలీన విధానం పట్ల విశ్వాసం ప్రకటించడం జరిగినది.

తాష్కెంట్ ఒప్పందం అనుసరించి పొరుగుదేశాలతో సత్సంబంధాల అభివృద్ధికి ఇండియా కృషిచేయగలదని శ్రీ బాగ్లా ఆ ప్రకటనలో ఇండియా దృక్పథాన్ని వ్యక్తపరచారు.

తాష్కెంట్ ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలు జరపడం ద్వారా సదభిప్రాయ పరస్పర విశ్వాసం, ఇరుగుపొరుగు దేశాల మధ్య మంచి సంబంధాలు పెంపొందగలవని ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు ఆశాభావం వ్యక్తపరచారు.

వియత్నాం పరిస్థితి పట్ల ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు ఆందోళన వ్యక్తపరచి విమాన దాడుల విరమణ శాంతిస్థాపనకు దోహదకరమని వారు పేర్కొన్నారు

జినీవా ఒప్పందాల ప్రాతిపదికపై వియత్నాం సమస్యను పరిష్కరించాలనే సూచన వారు జేశారు.

జింబాబ్వేలో కొనసాగుతున్న పరిస్థితి పట్ల వారు ఆందోళన వ్యక్తపరచి, పరిస్థితిని చక్కదిద్దడానికి అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుతీయరాదని వారు సూచించారు.

ఏడెన్ ప్రజలపోరాటానికి ఉభయదేశాల విదేశాంగ మంత్రులు సానుభూతిని వ్యక్తపరచారు. ఏడెన్‌పై సమితి తీర్మానాలను అమలుపరచాలని వారు సూచించారు

ఏడెన్‌కు త్వరలో స్వాతంత్ర్యం యివ్వాలని వారు కోరారు.

ఇండియా, ఇరాక్‌ల మధ్య మరింత సహకారం అభివృద్ధికి కృషి జరగగలదని వారు పేర్కొన్నారు.

(8 వ కాలం తిరువాయి)

ఆహారసమస్య పరిష్కారానికి కృషి

బీహార్ మిశ్రమ ప్రభుత్వం కనీస కార్యక్రమంలో హామీ

పాట్నా, మార్చి 9— ఆహారం, విద్య, గృహవసతి, ఆరోగ్యం, నిరుద్యోగ నిర్మూలన మున్నగు సమస్యలకు బీహార్ మిశ్రమ మంత్రివర్గం అధిక ప్రాధాన్యం ఇస్తున్నది.

కొత్తగా ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గం 33 అంశాలతో కనీస కార్యక్రమాన్ని నిన్న ప్రకటించినది.

అవినీతి నిర్మూలనకు ప్రత్యేక కృషి జరగగలదని ఆ కార్యక్రమంలో మిశ్రమ ప్రభుత్వం ప్రజలకు హామీ విచ్చినది.

రోటరీ ఇంటర్నేషనల్ ఉపకార వేతనాలు

బాలుర, బాలికలకు రెండేసి చొప్పున

కాకినాడ, మార్చి 9— రోటరీ జిల్లా 316లో 1969-70 సంవత్సరానికి రోటరీ ధర్మసంస్థనుంచి ఒక సంవత్సరం చదువు కార్యక్రమం కింద రెండు రెగ్యులర్ ఫెలోషిప్పులు, రెండు అడిషనల్ ఫెలోషిప్పులను రోటరీ ఇంటర్నేషనల్ ఇస్తున్నది. రోటరీ సంస్థ వున్నటువంటి ఏ దేశంలో ఏ యూనివర్సిటీలో నయినా ఏ రంగంలో నయినా ఒక సంవత్సరం చదవడానికి ఇది ఉపయోగపడుతుంది.

అభ్యర్థుల వయస్సు 20 నుంచి 28 సంవత్సరాల మధ్య వుండవలెను. బాచిలర్ డిగ్రీ పొంది, చదవాలని నిశ్చయించుకొనవలసిన భాష తెలిసి వుండవలెను.

రెగ్యులర్ ఫెలోషిప్పులకు బాలురు అర్హులు, అడిషనల్ ఫెలోషిప్పులకు బాలికలు అర్హులు.

అభ్యర్థి లిఖించినదరవలసినలోటువరకు దాకలాకోల ఫీజులు, రిజిస్ట్రేషన్, ట్యూషన్, లేబరేటరీ, స్కూలులో ఇతర జీతాలు, కొనవలసిన పుస్తకాలు, భోజనవసతి సౌకర్యాలు మున్నగు వాటికయ్యే ఖర్చులను ఒక్కొక్క ఫెలోషిప్పు కింద యిస్తారు. నిర్ణయించిన అభ్యర్థికై 30 వే రూపాయలను ఇంటర్నేషనల్ రోటరీ చెల్లిస్తుంది.

కాకినాడ రోటరీక్లబ్‌కు దరఖాస్తు చేయు అభ్యర్థులను రోటేరియన్లచే ఏర్పాటు చేయబడిన సంఘం సెలక్టుచేస్తుంది. ఆరు

(మిగతా 6 వ కాలంలో)



లోకసభలో అతివాద, మితవాద ప్రతిపక్షాల ఏర్పాటుకు సన్నాహాలు

న్యూఢిల్లీ, మార్చి 9— కొత్తగా ఎన్నికయిన లోకసభలో అతివాద, మితవాద పార్టీలచే వేరువేరుగా సంయుక్త ప్రతిపక్షాల ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి.

లోకసభలో ఏ ఒక్క ప్రతిపక్షానికి అధికారరీత్యా ప్రతిపక్షం హోదా పొందే శక్తిలేదు. అయితే దాదాపు అన్ని ప్రతిపక్షాలు తమ సంఖ్యను ఈ ఎన్నికలలో మెరుగుపరచుకొనడం జరిగినది.

అధికారరీత్యా ప్రతిపక్షంగా అహోదా పొందడానికి 521 సభ్యులుగల లోకసభలో మాటికి పదివంతులు సభ్యులుండాలి.

స్వతంత్ర, జనసంఘం, ప్రజా సోషలిస్టు పార్టీ, మితవాద కమ్యూనిస్టుల మధ్య ప్రాథమిక చర్చలు జరిగినవి. వచ్చేవారంలో మిగిలిన ప్రతిపక్షాల సభ్యులు ఇక్కడకు రావడంతో చర్చలు మరింత చురుకుగా కొనసాగగలవని భావిస్తున్నారు.

అతివాద, ప్రజాస్వామ్య పార్టీలు, వ్యక్తుల మధ్య సయోధ్య అవసరమని మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసినది.

అతివాద పార్టీలతోను, అభ్యుదయ వాదులతోను తమ పార్టీ సంప్రతింపులు జరుపుతుందని శ్రీ అపేపగ్వత్ తెలిపారు.

"అన్ని రంగాలలోను అతివాద శక్తులను సమైక్య పరచడానికి" తాము కృషి చేయగలమని ఆయన అన్నారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి ఇందుపై భిన్నంగా అభిప్రాయాన్ని వ్యక్తపరచినప్పటికి తమ పార్టీ తరపున అతివాద కమ్యూనిస్టుపార్టీతో హోదా ఆదరణ యోగ్యమైన ఏర్పాట్లు చేసుకొనడానికి కృషి జరగగలదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు గ్రూపు

శ్రీ డాంగే నాయకత్వం

న్యూఢిల్లీ, మార్చి 9— లోకసభ కమ్యూనిస్టు పార్టీ గ్రూపుకు శ్రీ ఎస్. ఎ. డాంగే నాయకులుగాను, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ఉపనాయకులుగాను వ్యవహరిస్తారు. మితవాద కమ్యూనిస్టుపార్టీకి లోకసభలో 23 మంది సభ్యులున్నారు.

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం నిన్న ఈ నిర్ణయాన్ని చేసినది.

లోకసభ కమ్యూనిస్టు పార్లమెంటరీ పార్టీ త్వరలో సమావేశమయి లాంఛనంగా నాయకుని ఎన్నుకుంటుంది.

విపణివీధి

విజయవాడ, మార్చి 9—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	958-00
" 10 గ్రాములు	0-6

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	410-00
పాతవి	490 00
పాలకొల్లులో కొత్తవి	870-00
పాతవి	390-00
అమలాపురంలో కొత్తవి	850-00
పాతవి	390-00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, మార్చి 9—

శ్రీ కె జయప్రకాష్‌రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. (ఫోన్: నెం. 49989)

[ధరలు 100 కె జి. లకు]

పసుపు	143-00	151-00
కందులు	106-00	108-00
ఎర్ర కందులు	93.00	98-00
పెసలు	120-00	125-00
మినుములు	140-00	150-00
శనగలు	138-00	142-00
నల్ల ఉలవలు	60-00	62-00
నల్లెం	100-00	115-00
తైదులు	64-00	65-00
మిర్చి	325-00	365-00
చింతపండు కొత్తది	190-00	260-00
ఉల్లిగడ్డలు	30-00	37-00
కుసుమలు	100-00	108-00
నువ్వులు [తెల్లవి]	220-00	250-00
ప్రత్తిగింజలు	83-00	88-00
పెద్ద కందిపప్పు	134-00	135-00
చిన్న కందిపప్పు	118-00	120 00
నీరశనగపప్పు	114-00	115-00
ధనియాలు	190-00	2 0-00
ఇలాకాయ	125-00	130-00
ఇలాతిపలు లు [పెద్దవి]	250-00	255-00
ఇలాలిపలుపలు [చిన్నవి]	174 00	182 00
ఆముదాలు	145-00	148-00
మినపప్పు	190-00	—
పెసరపప్పు	163-00	165-00
దుంచినూనె	44-50	—
గోధుమలు	140-0	155-00
ఎర్రగోధుమలు	115-00	120-00

ధన్యవాదాలు

భద్రాచలం నియోజకవర్గంనుండి లోక్‌సభకు ఎన్నికయ్యేందుకు నాకు అమూల్య సహకారాన్ని అందచేసిన విశాఖ, కూర్చు, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లా ఓటర్లకు, కాంగ్రెస్ కార్యకర్తలకు నా ధన్యవాదాలను యిందు మూలంగా తెలియజేస్తూ, వారి వారి సేవలకు సదా అందుబాటులో వుంటానని మనవి చేసుకొంటున్నాను.

శ్రీమతి బి. కె. రాధాబాయి

Printed and published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada · Editor: Narla Venkateswara Rao